# ప్రజా తపన

prajathapana.com


*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 61 మంగళవారం 18 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

## భారత్ అధ్యక్షతన 100 వ జీ-20 సమావేశం

**ప్రజా తపన , వారణాసి**

జీ-20 అధ్యక్ష హెూదాలో భారతదేశం ముఖ్యమైన మైలురాయి దాటింది. భారతదేశం అధ్యక్షతన 100వ జీ-20 సమావేశం జరిగింది. వారణాసిలో సమావేశం జరిగింది. మరో రెండు జీ-20 సమావేశాలు కూడా జరిగాయి. .ఆరోగ్య సేవలపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం గోవాలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం హైదరాబాద్‌లో జరిగాయి.

2022 నవంబర్ 16న బాలిలో జరిగిన సదస్సులో జీ-20 అధ్యక్ష బాధ్యతలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి అప్పగించారు. ఏడాది పాటు భారతదేశం జీ-20 అధ్యక్ష హెూదాలో కొనసాగుతుంది. 2022 డిసెంబర్ 1న జీ-20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది. 2023 నవంబర్ 30 వరకు భారతదేశం జీ-20 అధ్యక్ష హెూదాలో విధులు నిర్వర్తిస్తుంది. "వసుదైక కుటుంబకం"- "ఒక భూమి ఒకే కుటుంబం.ఒకే భవిష్యత్తు" నినాదంతో భారతదేశం జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. భారతదేశ జాతీయ జెండాలో ఉన్న మూడు రంగులతో జీ-20 లోగో రూపొందింది. సవాళ్ల మధ్య పర్యావరణ హిత అభివృద్ధి సాధన అంశాన్ని లోగో సూచిస్తుంది.

జీ-20 లో 19 దేశాలు (అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీఅరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా) సభ్యత్వం కల్గి ఉన్నాయి. ప్రపంచ జీడీపీ లో 85% కలిగి ఉన్న జీ-20 దేశాలు ప్రపంచ వాణిజ్యంలో 75% పైగా వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది జీ-20 దేశాల్లో నివసిస్తున్నారు. ఉన్నారు.సభ్యత్వం కలిగి ఉన్నాయి.

భారతదేశం అధ్యక్షతన జరుగుతున్న జీ-20 సమావేశాల్లో ప్రతినిధులు వ్యక్తిగతంగా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇంతవరకు జరిగిన జీ-20 సమావేశాల్లో

(మిగతా 2లో)

## సీఎం జగన్ అత్యవసర భేటీ

**రాజకీయ పరిణామాలపై విస్తృత చర్చ**

**తాడేపల్లి**



వైఎస్ఆర్‌సీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి కొంత మంది కీలక నేతలతో అత్యవసరంగా సమావేశం అయ్యారు. మమూలుగా అనంతపురం జిల్లా శింగనమలలో పర్యిటించాల్సి ఉంది. విద్యా దీవెన పథకానికి బటన్ నొక్కాల్సి ఉంది. కానీ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నిజానికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉదయం పులివెందులలో వైఎస్ అవినాష్ రెడ్డిని కలిశారు. ఆయనతో పాటు హైదరాబాద్ బయలుదేరారు. కానీ మధ్యలో సీఎం జగన్ నుంచి పిలుపు రావడంతో విజయవాడ చేరుకుని .. సమావేశంలో పాల్గొన్నారు.

వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ విచారణపై తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ హఠాత్తుగా వేగం పెంచడం వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయడంతో పాటు అవినాష్ రెడ్డిని కూడా నిందితునిగా చేర్చింది. అవినాష్ రెడ్డిని కూడా విచారణకు రావాలని ఆదేశించింది. ఈ పరిణామాలతో ఆయన అరెస్టు కూడా జరుగుతుదన్న ప్రచారం ఉంది. ఈ పరిణామాలపై ఎలా స్పందించాలి.. ఎలాంటి రాజకీయ వ్యూహాలు అలంభిచాలన్నదానిపై సీఎం జగన్ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డితో చర్చించినట్లుగా తెలుస్తోంది. అవినాష్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ

(మిగతా 2లో)



## ఉజ్బెకిస్థాన్‌లో రెండురోజుల పాటు హెల్త్ ఫోరమ్

**తాష్కెంట్**

ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ, భారతదేశం కలిసి సంయుక్తంగా ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో రెండు రోజుల పాటు హెల్త్ ఫోరమ్ 2023 నిర్వహించాయి. భారత ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రి డాక్టర్ ఇనయటోవా, భారత ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ సందేశం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి, ఇరు దేశాల దౌత్యవేత్తలతో పాటు.., భారత సంతతికి చెందిన డాక్టర్ దివ్య ఎస్. రాజ్‌రెడ్డి ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ దివ్య

(మిగతా 2లో)

## నేడు బద్వేలుకు చంద్రబాబు నాయుడు

**నాలుగు సంవత్సరాల తర్వాత**

**బద్వేలుకు వస్తున్న చంద్రబాబు**

**బద్వేలు**



బద్వేల్ కు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం వస్తున్నారు చంద్రబాబు రాక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లని చక చక జరిగిపోతున్నాయి కడపలో మంగళవారం జరిగే తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ సదస్సు ముగిసిన తర్వాత మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేసుకొని చంద్రబాబు బద్వేలుకు వస్తున్నారు మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ స్వగృహంలో చంద్రబాబు బసచేస్తారు అనంతరం బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు చెందిన కళ్యాణ మండపంలో బద్వేలు మైదుకూరు నియోజకవర్గాల చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరుగుతుంది దాదాపు రెండు గంటలపాటు జరిగే ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు అచ్చినాయుడు కడప జిల్లా నేతలు పాల్గొంటారు చంద్రబాబు నిర్వహించే ఈ సమావేశం అత్యంత కీలకంగా మారింది బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం రిజర్వ్ అయిన తర్వాత ప్రతి ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇప్పుడు పరిణామాలు మారడంతో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమా గా ఉన్నారు అంతేకాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పార్టీ పటిష్టంగా ఉంది మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి పార్టీ విజయం కోసం ఎన్నికల ముందు నుంచే

(మిగతా 2లో)

## అన్నామలైపై రూ. 500 కోట్లకు.. పరువు నష్టం దావా

**చెన్నై**

తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షుడు అన్నామలై డీఎంకే ఫైల్స్ పేరుతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై చేసిన ఆరోపణలపై డీఎంకే కన్నెర్ర చేసింది. అన్నామలైకి లీగల్ నోటీసులు పంపింది. 500 కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేసింది. డీఎంకే 1.34 లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందంటూ అన్నామలై ఆరోపించారు.రెండు రోజుల క్రితం అన్నామలై డీఎంకె ఫైల్స్ విడుదల చేశారు. మున్ముందు మరిన్ని ఫైల్స్ విడుదల చేస్తామన్నారు. చెన్నైలో మొదటి దశ మెట్రోరైలు ప్రాజెక్టు టెండర్‌ను ఓ సంస్థకు కేటాయించి ఎన్నికల నిధుల కోసం రూ.200 కోట్ల మేరకు ముడుపులు స్వీకరించినట్లు అన్నామలై స్టాలిన్‌పై ఆరోపణలు చేశారు. డీఎంకే ఫైల్స్ పేరుతో డీఎంకే ఎంపీలు, మంత్రుల ఆస్తులు, అక్రమార్జనల వివరాలను విడుదల చేశారు. 2006 నుండి 2011 వరకు డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చెన్నైలో మొదటి దశ మెట్రోరైలు ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు అనుమతి లభించిందని, ఆ ప్రాజెక్టు కోసం జికా సంస్థ 59 శాతం, కేంద్ర ప్రభుత్వం 15 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 21 శాతం మేరకు నిధులు కేటాయించాయని, ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.14 వేల కోట్లుగా నిర్ణయించారని, ఆ తర్వాత ఎన్నికలు జరిగేందుకు 6 నెలల వ్యవధి ఉన్న సమయంలో అత్యవసరంగా టెండర్లు రూపొందించారని చెప్పారు. 2010 మే ఐదున కేంద్ర ప్రభుత్వం ఎక్జిమ్ పాలసీని



తీసుకువచ్చిందని, విదేశీ సంస్థలు టెండర్ కోసం ప్రయత్నిస్తే ఆ టెండర్‌ను ఎలా అంచనా వేయాలనే నియమాలను ఎగ్జిమ్ పాలసీలో పేర్కొన్నారని అన్నామలై వివరించారు. ఎగ్జిమ్ పాలసీ అమలులోకి

(మిగతా 2లో)

## స్వలింగ సంపర్కుల వివాహాలకుచట్టబద్ధత కల్పించలేం

**న్యూఢిల్లీ**

స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించలేమని ఇవాళ మరోసారి కేంద్రం స్పష్టం చేసింది. ఆడ, మగ మధ్య జరిగే పెళ్లిళ్లను మాత్రమే వ్యవస్థ గుర్తిస్తుందని కేంద్రం సుప్రీంకోర్టులో తెలిపింది. ప్రస్తుతం ఉన్న వివాహ వ్యవస్థతో సమానంగా గే వివాహాలను చూడలేమని, ఇది ప్రతి పౌరుడి ప్రయోజనాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు పేర్కొన్నది. సేమ్ సెక్స్

(మిగతా 2లో)



# ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి జయంతి వేడుకలు

**ప్రజా తపన ,**

ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి 175 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా కందుకూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ కన్నయ్య మాట్లాడుతూ ఆనాటి సమాజంలో ఉన్న అనేక సాంఘీక దురాచారాలను రూపుమాపటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు కందుకూరి అని కొనియాడారు.ఆత్మీయ అతిథిగా హాజరైన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ సమాజ ఉద్ధరణకు శాశ్విత పరిష్కారం రచనా విధానమని నమ్మి అనేక సాహిత్య ప్రక్రియలలో సృజనాత్మక రచనలు చేసి సంఘ సంస్కరణకు పూనుకున్న మహామనీషి అని ఆయన దేనినైనా పనుల రూపంలో చేసిచూపించిన దార్శనికుడు అని కొనియాడారు.ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కందుకూరి ఆధునిక యుగకర్త అని తాను




నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని ,ఆస్తిని ప్రజలపరం చేసిన మహోన్నతుడు కందుకూరి అని ఆయన స్త్రీ జనోద్దరణకు,పత్రికా రంగానికి అరవిళ కృషిచేసారని , సమాజ సంస్కరణే తన దృక్పధమని నొక్కి వక్కాణిస్తూ ఎన్నో రచనలు చేసారని ముఖ్యంగా నాటక రంగం ద్వారా సమాజ సందేశాన్ని ఇచ్చిన స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. సమాజంలో ఉన్న సాంఘీక రుగ్మతలపై తన గళాన్ని వినిపించటానికి కలాన్ని ఆయుధంగా చేసుకొని అందులో సఫలీ కృతులయ్యారని అందుకే ఆయన జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన నాటకాలు సమాజ దిక్సూచియై నేటికి గొప్ప సందేశాన్ని ఇస్తూ సార్వకాలక సార్వజనీనమై వెలుగొం దుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డా కట్టెపోగు రత్నశేఖర్,డా మరడాన సుబ్బారావు,డా యల్ గిరీష్ కుమార్,యం స్వామి,కోస్టు గోవిందరావు,రెడ్డిపోగు మధు, స్వామి, కుశరాజు, షణ్ముగరావు, ఢిల్లీ,ధనలక్ష్మి,,పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అధ్యక్షతన 100 వ జీ-20 సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

110 దేశాలకు చెందిన దాదాపు 12,300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. జీ-20 సభ్య దేశాలు, 9 ఆహ్వానిత దేశాలు, 14 అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇంతవరకు జరిగిన 100 జీ-20 సమావేశాలు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 41 నగరాల్లో జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో దేశవ్యాప్తంగా జీ-20 సమావేశాలు విజయవంతంగా జరిగాయి. జీ-20 అధ్యక్ష హోదాలో దేశంలో దాదాపు 60 నగరాల్లో విదేశీ ప్రతినిధులు పాల్గొనే 200 కి పైగా జీ-20 సంబంధిత సమావేశాలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుంది. భౌగోళిక పరంగా ఇంతవరకు ఇంత భారీ విస్తీర్ణంలో గతంలో జీ-20 సమావేశాలు జరగలేదు.విస్తృత స్థాయిలో చర్చలు జరిగేలా చూసేందుకు మొత్తం 13 షెర్పా ట్రాక్ వర్కింగ్ గ్రూపులు, 8 ఫైనాన్స్ ట్రాక్ వర్క్ స్ట్రీమ్‌లు, 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌లు, 4ఇనిషియేటివ్‌లు ఏర్పాట య్యాయి. అధ్యక్ష హోదాలో భారతదేశం జీ-20 లో తొలిసారిగా విపత్తు ప్రమాద తగ్గింపు పై వర్కింగ్ గ్రూప్ ఏర్పాటయింది. స్టార్ట్ అప్ 20 వర్కింగ్ గ్రూప్ తో సహా ముఖ్య శాస్త్రవేత్తల రౌండ్ టేబుల్ కూడా తొలిసారిగా ఏర్పాటయ్యాయి. ప్రైవేటు రంగం, విద్యా రంగం, ప్రజలు, యువత, మహిళల మధ్య చర్చలు జరగడానికి వీలు కల్పించే 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ సమావేశాల్లో పార్లమెంట్ సభ్యులు,ఆడిట్ అధికారులు, స్థానిక పట్టణ సంస్థల అధికారులు పాల్గొంటారు.

ఇంతవరకు మూడు మంత్రుల స్థాయి సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 2023 ఫిబ్రవరి 24-25 తేదీల్లో బెంగుళూరు లో జరిగింది.జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశం 2023 మార్చి 1-2 న న్యూఢిల్లీలో జరిగింది. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల రెండవ సమావేశం 2023 ఏప్రిల్ 12,13 తేదీల్లో వాషింగ్టన్ లో జరిగింది. రెండు షెర్పా సమావేశాలు ఉదయపూర్ ( 2022 డిసెంబర్ 4-7 తేదీలు ), కుమారకోమ్ (30 మార్చి 2 ఏప్రిల్ 2023) లో జరిగాయి. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు, విదేశాంగ మంత్రుల సమావేశం, షెర్పా సమావేశాలకు సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలకు చెందిన ప్రతినిధులు రికార్డు స్థాయిలో హాజరయ్యారు. 28 దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు ( 18 జీ-20 సభ్య దేశాలు, 9 అతిథి దేశాలు, ఏయూ చాయ్ -కొమొరోస్), రెండు దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల డిప్యూటీ/ సహాయ మంత్రులు ( జపాన్, రిపబ్లిక్ అఫ్ కొరియా) విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యారు. జీ-20 దేశాలు గుర్తించిన ప్రాధాన్యతా అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపిన విదేశాంగ మంత్రుల సమావేశం ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. ఎమ్ బి డి సంస్కరణల అమలు, మొదటి ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో రుణ అంశాలు, బహుళ స్థాయి సంస్కరణలు, అభివృద్ధి సహకారం, ఆహారం, ఇంధన భద్రత, తీవ్రవాద నిరోధం,కొత్తగా ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు, ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి, విపత్తు ప్రమాద తీవ్రత తగ్గింపు అంశంపై విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆమోదించిన అంశాలపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది.

దక్షిణ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు, అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ప్రధానమంత్రి అధ్యక్షతన భారతదేశం 2023 జనవరి నెలలో వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు నిర్వహించింది. దీనిలో 125 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. 18 దేశాలకు చెందిన అధిపతులు/ మంత్రులు సమావేశానికి హాజరయ్యారు. ఆఫ్రికా దేశాలకు జీ-20 లో భారతదేశం అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోంది.దక్షిణాఫ్రికా( జీ-20 సభ్య దేశం) మారిషస్, ఈజిప్ట్, నైజీరియా, ఏయూ చైర్- కొమరోస్, ఏయూడిఏ-ఎన్ఈపిఏడి ఆఫ్రికా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

భారతదేశం ఆతిధ్యం ఇస్తున్న సమావేశాలకు హాజరవుతున్న విదేశీ ప్రతినిధులు భారతదేశ వైవిధ్యం, సమ్మిళిత సంప్రదాయాలు,సాంస్కృతిక గొప్పతనాన్ని తెలుసుకోవడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిరు ధాన్యాలతో చేసిన వంటకాలను ప్రతినిధులు రుచి చూస్తున్నారు. అనేక రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, విహారయాత్రలు ప్రతినిధులను అలరిస్తున్నాయి. సమావేశాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 150కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న 7,000 మందికి పైగా కళాకారులు స్థానిక, జాతీయ కళారూపాలను ప్రదర్శించారు. ప్రజల భాగస్వామ్యంతో అనేక ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. సంపూర్ణ ప్రభుత్వం, సమాజ సహకారం స్ఫూర్తితో సమావేశాలు నిర్వహిస్తున్న భారతదేశం జీ-20 ని ప్రజల జీ-20 గా మార్చేందుకు కృషి చేస్తోంది. జీ-20 సమావేశాల సందర్భంగా పాఠశాలలు /కళాశాలలు/ విశ్వవిద్యాలయాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. స్థానికంగా జరుగుతున్న అన్ని కార్యక్రమాల్లో జీ-20 ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం క్విజ్ పోటీలు, సెల్ఫీ పోటీలు, చ జీ-20 ఇండియా కథల పోటీలు, జీ-20 ఇతివృత్తంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి, హరిత అభివృద్ధి, పర్యావరణహిత జీవన శైలి, సాంకేతిక మార్పు, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, మహిళా సాధికారత, ప్రపంచ శాంతి అంశాలపై దృష్టి సారించి పనిచేయాలని భారతదేశం నిర్ణయించింది. భారతదేశం ప్రతిపాదించిన సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళిక కు జీ-20 సభ్య దేశాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం అనుసరిస్తున్న విధానాలు, సభ్య దేశాల నుంచి అందుతున్న సహకారంతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో జీ-20 కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

# సీఎం జగన్ అత్యవసర భేటీ

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే కాదు.. సీఎం జగన్‌కు సోదరుడు అవుతారు. కుటుంబానికి సంబంధించిన ఇష్యూ కావడంతో పాటు.. ఈ హత్య కేసులో అవినాష్ రెడ్డి కుటుంబానికి జగన్ మద్దతుగా ఉంటున్నారు. అదే సమయంలో సీఎం జగన్ సతీమణి భారతి అటెండర్ నవీన్ , సీఎం జగన్ పీఏ కృష్ణమోహన్ రెడ్డిలను సీబీఐ విచారణ జరిపింది. వారికి అవినాష్ రెడ్డి వైఎస్ వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారు జామున ఫోన్ చేసినట్లుగా కాల్ రికార్డ్స్ ఉండటంతో ఈ విచారణ జరిపింది. అందుకే ఈ కేసు విషయంలో సీఎం జగన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని న్యాయనిపుణులతోనూ మాట్లాడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి .వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి కానీ ఆయన కుటుంబానికి ఏమీ సంబంధంలేదని.. ఓ కన్ను మరో కన్నును ఎందుకు పొడుచు ˆంటుందని జగన్ అసెంబ్లీలో చెప్పారు. ఈ హత్య ఘటనలో జరుగుతోందంతా తప్పుడు ప్రచారమే నంటున్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి .. వైఎస్ వివేకా చేసుకున్న రెండో పెళ్లి వల్లనే ఈ హత్య జరిగిందని కోర్టుకు చెబుతున్నారు. వైఎస్ భాస్కర్ రెడ్డి వివాహేతర బంధం వల్ల.. ఈ హత్య జరిగిందని వాదిస్తున్నారు. ఈ కేసులో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటూ డటంతో ఎప్పుడేం జరుగుతోందనని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు టెన్షన్ పడుతున్నాయి.

# ఉజ్బెకిస్థాన్‌లో రెండురోజుల పాటు హెల్త్ ఫోరమ్

(మొదటిపేజీ తరువాయి)

ఎస్. రాజ్ రెడ్డిని ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య మంత్రిత్వశాఖ ఇటీవలే భారతదేశానికి తమ అధికార ప్రతినిధిగా నియమించింది.హెల్త్ ఫోరమ్ 2023లో ప్రధానంగా భారతదేశంలో ప్రాచుర్యం పొందుతున్న ఆయుష్ వైద్యవిద్యను ఉజ్బెకిస్థాన్‌లోనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంకా, భారతదేశానికి.. అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏఐజీ, యశోద, అపోలో, శ్రీశ్రీ హోలిస్టిక్, రెయిన్‌బో, జీఎస్ఎల్.. ఇంకా ఢిల్లీ, ముంబైలకు చెందిన మేదాంత, ఫోర్టిస్, సర్వోదయ, ఆకాష్ లాంటి ఆస్పత్రులతోపాటు హెటెరో, డాక్టర్ రెడ్డీస్, బయోఫెర్న్ లాంటి ఫార్మా సంస్థలతో ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం, అక్కడి ఆరోగ్య మంత్రిత్వశాఖ, వైద్య సంస్థలు వందకు పైగా ఎంఓయూలపై సంతకాలు చేసుకున్నారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ, డాక్టర్ డీవై పాటిల్ కాలేజీ, సబమత్, జేఎస్ఎస్ యూనివర్సిటీలు, కూడా ఈ ఎంఓయలు చేసుకున్నవాటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ కూడా అయిన డాక్టర్ బి. దివ్య ఎస్.రాజ్‌రెడ్డి మాట్లాడుతూ, రెండు దేశాలకు మధ్య వైద్య రంగంలో ద్వైపాక్షిక సంబంధాలు చాలా మెరుగుపడుతున్నాయి. భారతీయ వైద్య, ఆయుష్ మంత్రులు, మేదాంత ఆస్పత్రి అధినేత, నియో ఇన్‌స్టిట్యూట్ ఎండీ తదితరులకు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం నుంచి వైద్య రంగంలో వారు అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వ మెడల్స్ లభించాయి. ఇప్పుడు భారతదేశానికి చెందిన పలు (వైద్య విద్యా, ఫార్మా మరియు) ఆస్పత్రులతో ఎంఓయూలు కుదరడంతో ఉజ్బెకిస్థాన్ ( మరియు భారత దేశాల) లో వైద్యసేవల రంగం మరింత పురోగతి సాధిస్తుందన్న విశ్వాసం కలిగింది. ఇరుదేశాలకు వారధిగా ఉండేందుకు నాకు అందిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను అని చెప్పారు.(భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షతులై), వైద్య పర్యాటకం సహా అన్ని రంగాల్లో భారతదేశంతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని తమ దేశంలోని వైద్య మంత్రిత్వశాఖను ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియొయెవ్ ఆదేశించారని నియో సంస్థ సీఈఓ డాక్టర్ బీవీకే రాజ్ తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తంలో తమ సంస్థకు చెందిన డాక్టర్ బి.దివ్య ఎస్.రాజ్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తుండటం, భారత సంతతికి చెందిన ఆమెను ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం భారతదేశంలో తమ ప్రతినిధిగా నియమించడం ఎంతో సంతోషకరమని చెప్పారు.

# స్వలింగ సంపర్కుల వివాహాలకుచట్టబద్ధత కల్పించలేం

(మొదటిపేజీ తరువాయి)

మ్యారేజీలకు గుర్తింపు కల్పిస్తే అప్పుడు వివాహ చట్టాన్ని సంపూర్ణంగా మార్చాల్సి వస్తుందని కోర్టు తెలిపింది.స్వలింగ సంపర్కుల వివాహాలపై దాఖలైన పిటీషన్లకు కౌంటర్‌గా సుప్రీంలో కేంద్రం అఫిడవిట్ వేసింది. అయితే గే మ్యారేజీలపై వేసిన పిటీషన్లు కేవలం పట్టణ ఎలైట్ వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే అవుతాయని, సామాజిక ఆమోదం కోసం ఆ పిటీషన్లు వాళ్లు వేశారని కేంద్రం తన అఫిడవిట్‌లో తెలిపింది. గే మ్యారేజీల గురించి పార్లమెంట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం చెప్పింది.చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎస్‌కే కౌల్, రవీంద్ర భట్, హిమా కోహ్లీ, పీఎస్ నర్సింహాలతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టింది. గే



మ్యారేజీలకు చట్టబద్ధత కల్పించకపోవడం వివక్ష కాదు అని, ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ వివాహాలకు గుర్తింపు ఉందని, భారతీయ సామాజిక కోణంలోనూ పెళ్లికి ప్రత్యేక విశిష్టిత ఉందని, హిందూ మత చట్టాల్లోని అన్ని శాఖల్లో ఆడ,మగ పెళ్లిని పవిత్రంగా చూస్తారని కేంద్రం తెలిపింది. ఇస్లాం మతంలోనూ పెళ్లి ఓ కాంట్రాక్టే అయినా, ఆ ఒప్పందం పవిత్రమైందని, కేవలం ఆడ, మగ మధ్య జరిగే పెళ్లిళ్లకు మాత్రమే ఆ మతంలోనూ ఆమోదం ఉందని కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది.

# నేడు బద్వేలుకు చంద్రబాబు నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

కష్టపడుతున్నారు ఇది ఎవరు కూడా కాదని నిజం గతంలో కంటే ఇప్పుడు వారు ఎంత స్పీడ్ గా ఉన్నారుఇటీవల కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ రెండు సమావేశాల్లో చంద్రబాబు నాయుడు బద్వేలు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు కార్యకర్తలు నాయకులు బాగా పని చేస్తున్నారని కితాబు ఇచ్చారు ఎన్నికల సమయం మరి ఎంతో దూరంలో లేదని ఇప్పటినుంచి నాయకులు కార్యకర్తలు మరింతగా పనిచేయాలని వారికి చెప్పడం జరిగింది ఇది ఇలా ఉంటే బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరనేది ఇప్పటివరకు స్పష్టంగా రావడం లేదు బద్వేల్ అసెంబ్లీ తర్వాత ప్రతి ఎన్నికల్లోను కొత్త ముఖాలే అభ్యర్థిగా ఉంటూ వచ్చారు తాజాగా జరిగిన 2019 ఎన్నికల్లో డాక్టర్ రాజశేఖర్ ను అభ్యర్థిగా పోటీ చేశారు తాజాగా జరిగిన బద్వేల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో డాక్టర్ రాజశేఖర్ ను పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది కానీ తెలుగుదేశం పార్టీ ఉప ఎన్నికల్లో పోటీ చేయలేదు ఇప్పుడు డాక్టర్ రాజశేఖర్నుతెలుగుదేశం దూరంగా పెట్టింది ఆయన కూడా తెలుగుదేశం పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు ఇప్పుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్త అభ్యర్థి కోసం వేట ప్రారంభించినట్లు ప్రచారం చాలా రోజులుగా జరుగుతుంది ఈ ప్రచారాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా కాదనలేక పోతున్నారు బద్వేలు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సమ్మెట అబ్రహం తోపాటు మరో నలుగురు వ్యక్తులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు వారి జాబితా కూడా నారా చంద్రబాబు నాయుడు దగ్గర ఉన్నట్లు సమాచారం ఏది ఏమైనా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చెప్పినవారికి పార్టీ టికెట్ చంద్రబాబు కట్టబెడతారని సమాచారం గతంలో కూడా ఇలాగే జరిగింది ఇప్పుడు కూడా అదే జరగబోతుంది కానీ ఆశావాహులు తమ ప్రయత్నాలు ఇప్పటికే ముమ్మరం చేసినట్లు సమాచారం బుధవారం బద్వేల్ లో జరిగే సమావేశంలో చంద్రబాబు నాయుడు అభ్యర్థిని ప్రకటిస్తారా అనే ఉత్కంఠ నెలకొంది ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలకు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను చంద్రబాబు ముందుగానే ప్రకటించి సంచలనం తెలిపారు బద్వేల్ లో కూడా ఇలాంటి సంచలనం రేపుతారా అని నాయకులు కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు

# అన్నామలైపై రూ. 500 కోట్లకు.. పరువు నష్టం దావా

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన తొమ్మిది రోజులలోపునే అంటే 2010 మే 14న టెండర్లు జారీ చేశారని చెప్పారు. నాడు అందులో మూడు సంస్థల పాల్గొన్నాయని, టెండర్లు కొద్ది రోజులపాటు తెరవని సమయంలో ఓ సవరణ తీసుకువచ్చారని, ఆ మేరకు టెండర్‌లో కస్టమ్స్ సుంకం అదనంగా చేర్చుతూ సవరణ తీసుకువచ్చారన్నారు. ఆలోపున ఫైనాన్షియల్ బిడ్‌ను సమర్పించటం పూర్తయ్యిందని, అయితే ఎగ్జిమ్ పాలసీ మేరకు కస్టమ్స్ పన్నును చేర్చకూడదనే షరతు ఉందని, ఇక కస్టమ్స్ పన్నును చేర్చకమునుపు రూ.1417 కోట్ల మేరకు చైనాకు చెందిన ఓ సంస్థ టెండర్‌కు అర్హత కలిగి ఉండటంతో, చైనా సంస్థ తర్వాతి స్థానంలో అంటే రెండో స్థానంలో రూ.1434 కోట్ల ఆఫర్‌తో ఆల్‌స్టామ్ సంస్థ ఉండేదని, కస్టమ్స్ పన్నును చేర్చిన దరిమిలా రెండో స్థానంలో ఉన్న ఆల్‌స్టామ్ సంస్థ మొదటి స్థానానికి చేరుకుందని, టెండర్ ముగిసిన తర్వాత కస్టమ్స్ పన్నుల మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారని, కానీ టెండర్‌ను ఆల్‌స్టామ్ సంస్థకే అప్పగించారని అన్నామలై ఆరోపించారు. ఆల్‌స్టామ్ సంస్థ ముడుపుల ద్వారానే టెండర్లు దక్కించుకోవడటం ఆనవాయితీ అని, ఆ కారణంగానే అమెరికాలో ఆ సంస్థకు 771 మిలియన్ డాలర్ల జరిమానా కూడా విధించారని చెప్పారు. ఈ వ్యవహారంలో ఆల్‌స్టామ్ సంస్థ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు రూ.200 కోట్లు చెల్లించినట్లు ఆరోపించారు. ఆ ముడుపులు రెండు దేశాలకు చెందిన షెల్ సంస్థల ద్వారా అందాయని పేర్కొన్నారు. 2011 శాసనసభ ఎన్నికల విరాళం రూపంలో రూ.200 కోట్ల ముడుపులు చెల్లించారని ఆయన తెలిపారు.డీఎంకే అవినీతి గురించి సీబీఐకి తాను త్వరలో ఫిర్యాదు చేయనున్నానని, మెట్రోరైలు ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 15 శాతం నిధులు కేటాయించడ వల్ల ఈ కేసును సీబీఐ విచారణ జరిపేందుకు వీలుందని కూడా అన్నామలై చెప్పారు.వాస్తవానికి అన్నామలై ఆరోపణలు చేసిన రోజే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎంకే హెచ్చరించింది. అన్నంత పనీ చేసింది. లీగల్ నోటీసులపై అన్నామలై స్పందించాల్సి ఉంది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# టీటీడీపై 40 నకిలీ వెబ్ సైట్లు

**తిరుపతి:**

అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదనకు అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు తిరుమల తిరుపతి దేవస్థానంపై నకిలీ వెబ్ సైట్లను సృష్టించి అమాయకులైన భక్తులను మోసంచేస్తున్నారు. కొంత కాలంగా టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డికి వస్తున్న ఫిర్యాదులపై అప్రమత్తమైన టీటీడీ నకిలీ వెబ్ సైట్లపై దృష్టి సారించింది. దాదాపు నలభైకు పైగా నకిలీ వెబ్ సైట్లను గుర్తించి వాటిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుమల శ్రీవారి దర్శనానికి దేశ విదేశాల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. క్షణకాలం పాటు జరిగే శ్రీనివాసుడి దివ్య మంగళ దర్శనం కోసం ఎన్ని రోజులైనా నిరీక్షిస్తారు. తిరుమలకు వచ్చే భక్తులకు అనేక రకాలుగా స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేస్తుంటుంది టీటీడీ. ఇందులో ముఖ్యంగా సిపార్సు లేఖలు, ఆన్లైన్ బుకింగ్ ద్వారా అంటే టీటీడీ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకుంటూ ఉంటారు. ఇలా వచ్చే భక్తులు స్వామి వారిని అతిదగ్గరగా చూసే వీఐపీ బ్రేక్ దర్శనం లభిస్తే చాలు.. వారి జన్మ ధన్యం అయినట్లుగా భావిస్తుంటారు. వీటితో పాటుగా స్వామి నిత్య సేవలంటే ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తారు. ఇంతటి డిమాండ్ ఉండే ఆర్జిత సేవల్లో పాల్గొనాలంటే మహద్భాగ్యంగా భావిస్తారు భక్తులు. శ్రీనివాసుడికి నిత్యం నిర్వహించే సేవలను కేవలం ఒక్కటి రెండు సేవలకు మాత్రమే సిపార్సు లేఖలు వర్తిస్తుంది. టీటీడీ ఆన్లైన్ ద్వారా నిర్వహించే లక్కీ డ్రిప్ విధానం ద్వారా సేవా టిక్కెట్లు పొందాల్సి ఉంటుంది. శ్రీనివాసుడి భక్తుల కోసం టీటీడీ అధికారిక వెబ్ సైట్ లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వర్చువల్ ఆర్జిత సేవ, వయోవృద్దులు, అంగప్రదక్షిణ, వంటి టిక్కెట్లను ద్వారా విడుదల చేస్తూ వస్తుంది. శ్రీనివాసుడి దర్శనాలకు భారీ డిమాండ్ ఉండే వాటిపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు నకిలీవెబ్ సైట్లు సృష్టించి వాటిలో ఆర్జీత సేవలు బుక్కింగ్ చేసుకోవచ్చు అంటూ నమ్మబలికి అమాయకులైన భక్తులను మోసగిస్తున్నారు. అయితే ఇలాంటి మాయగాళ్ల వలలో పడి ప్రతినిత్యం ఎంతో మంది భక్తులు నిలువు దోపిడికి గురి అవుతున్నారు. రోజూ పదుల సంఖ్యలో భక్తులు మోసపోయి తిరుమలకు వచ్చి తాము మోసపోయాం అంటూ గ్రహించి టీటీడీ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి తిరిగి వెళ్తుంటారు. ఎన్నో ఆశలతో తిరుమలకు వచ్చిన వారికి చివరికి వారి ఆశలు అంతా అడియాశలుగా మిగిలిపోతుంటాయి. భక్తుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి తిరిగి వారి నగదు వారికి ఇప్పించడంతో పాటుగా, భక్తులను మోసగించిన కేటుగాళ్లలను చాకచక్యంగా వల పన్ని మరి పట్టుకుని కటకటాల పాలు చేస్తుంటారు విజిలెన్స్, పోలీసులు. ఎప్పటికప్పుడు కొత్త రకం మోసాలతో భక్తులను మోసగించే మాయగాళ్లు నకిలీ వెబ్ సైట్ లను పుట్టగొడుగులు లాగా సృష్టించి సామాన్య భక్తుల నుంచి ధనవంతుల వరకూ ఎంతో ఈజీగా మోసగిస్తున్నారు. కేవలం ఆంధ్ర, తెలంగాణాలోనే కాకుండా, తమిళనాడు,కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ, ముంబై, కేరళ, వంటి రాష్ట్రాల్లో సైతం కేటుగాళ్లు తమ పంజా విసురుతున్నారు. టీటీడీ నకిలీ వెబ్ సైట్లపై ఉక్కు పదం మోపేందుకు సిద్ధం అయింది. టీటీడీ టికెట్స్ బుకింగ్ అంటే చాలా వెబ్ సైట్లు వివిధ సెర్చ్ ఇంజిన్ లో చూపిస్తున్నాయి. అందులో నిజమైన వెబ్ సైట్ కనుకోవడం చాలా కష్టతరంగా మారిన నేపథ్యంలో దాదాపు 40కు పైగా నకిలీ వెబ్ సైట్లను గుర్తించింది టీటీడీ. టీటీడీ పేరుతో భక్తులును మోసగిస్తున్న 40 వెబ్ సైట్ల ఐపీలపై పోలీసులుకు టీటీడీ ఐటీ జీఎం సందీప్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నకిలీ వెబ్ సైట్ నిర్వాహకులు దర్శన టిక్కెట్లు, వసతి గదులు కేటాయింపు, ఉద్యోగాలు కల్పిస్తామంటూ మోసం చేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి 40 నకిలీ వెబ్ సైట్లపై దర్యాప్తు చేపట్టారు పోలీసులు. భక్తులు కేవలం టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్ లో మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోవాలని, మోసగాళ్లను నమ్మి మోసపోవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తుంది.

# సోమిరెడ్డితో కోటంరెడ్డి భేటీ

**నెల్లూరు:**

వైసీపీనుంచి బయటకొచ్చిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. టీడీపీ తరపున పోటీ చేస్తానని అప్పట్లోనే ప్రకటించారు. అయితే ఆయనింకా టీడీపీలో చేరలేదు, పసుపు కండువా కప్పుకోలేదు. ఈలోగా రూరల్ లో కోటంరెడ్డి వర్గీయులు, టీడీపీ కార్యకర్తల మధ్య సమన్వయం కోసం తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని టీడీపీలోకి పంపించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరారు. ఆ తర్వాత ఆయన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా పాల్గొన్నారు. ఇప్పుడు గిరిధర్ రెడ్డి రూరల్ లో టీడీపీతో సమన్వయం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. తాజాగా ఆయన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిశారు. టీడీపీలో చేరిన తర్వాత నేరుగా ఆయన ఇలా నెల్లూరు జిల్లా టీడీపీ నేతల్ని కలవడం ఇదే తొలిసారి. ముందుగా టీడీపీ కేడర్ తో కోటంరెడ్డి సోదరులు సమన్వయం చేసుకుంటున్నారు. గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరిన తర్వాత ఆయన అన్న శ్రీధర్ రెడ్డి ప్రెస్ మీట్లలో కనిపించడంలేదు. ఆయన్ను పూర్తిగా టీడీపీ నేతగాన్ లెక్క వేస్తున్నారు. శ్రీధర్ రెడ్డి మాత్రం తాను రెబల్ ఎమ్మెల్యేగానే కొన్నాళ్లు ఉండాలనుకుంటున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన ఆందోళనలు, నిరసనలు ఉంటున్నాయి. ఒకవేళ పార్టీ ముద్ర పడితే, తసత్థులతో ఇబ్బంది అని ఆయన ఆలోచి స్తున్నారు. అయితే ఈలోగా ఆయన టీడీపీ కేడర్ తో సఖ్యతగా ఉంటున్నారు. అటు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా టీడీపీ కేడర్ ని కలుపుకొని వెళ్తున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోకి వచ్చే డివిజన్లలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆత్మీయ సమవేశాలు ఏర్పాటు చేస్తూ టీడీపీ నేతలు, కార్యకర్తలను కలుస్తున్నారు. ఇటీవల చంద్రబాబు నెల్లూరు పర్యటన సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా హడావిడి చేశారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు, ఇతర కీలక నేతల్ని కలిశారు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ కీలక నేతలతో నేరుగా గిరిధర్ రెడ్డి కలసిన సందర్భాలు లేవు. తాజాగా ఆయన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పుడు ఇరు వర్గాల మధ్య మాటల తూటాలు పేలేవి. ఇప్పుడు సోమిరెడ్డితోపాటు కోటంరెడ్డి వర్గం కూడా టీడీపీలోనే ఉండటంతో.. సఖ్యత తప్పనిసరి అయింది. కోటంరెడ్డి వైసీపీలో ఉండగా.. టీడీపీ నేతలపై జరిగిన కొన్ని దాడి కేసుల్లో ఆయన కూడా ముద్దాయిగా ఉన్నారు. ఆమధ్య కోటంరెడ్డి ప్రధాన అనుచరుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. ఈ విషయంలో టీడీపీ నుంచి కూడా కొంతమంది కోటంరెడ్డి ఎంట్రీని తట్టుకోలేకపోతున్నారు. అందుకే ఆయన సడన్ ఎంట్రీకి రెడీగా లేరు. ముందుగా టీడీపీలోకి వెళ్లిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అక్కడ అన్ని వ్యవహారాలు చక్కబెడుతున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి టీడీపీలో ఎంట్రీ ఇచ్చి పార్టీ తరపున పోరాడే సమయానికి ఆ పార్టీలో ఎవరూ ఆయనకు వ్యతిరేక వర్గంగా ఉండకూడదనే ప్రణాళికతో కోటంరెడ్డి బ్రదర్స్ తమ వ్యూహాలను అమలులో పెట్టారు.

# స్టీల్ ప్లాంట్ కొనుగోళ్లు... నిబంధనల్లో ట్విస్ట్

**విశాఖపట్టణం:**



విశాఖ స్టీల్ ప్లాంట్ కొనుగోలు ఆసక్తి చూపుతున్న తెలంగాణకు కేంద్రం నిబంధనల ట్విస్ట్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను ఏ రాష్ట్ర ప్రభుత్వం గానీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలు చేసేందుకు లేదని నిబంధనలు చెబుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు మూలధనం సమకూర్చేందుకు యాజమాన్యం జారీచేసిన ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్(ఈవోఐ) బిడ్ గడువును మరో ఐదు రోజులు పొడిగించింది. శనివారం మధ్యాహ్నంతో ముందుగా నిర్ణయించిన గడువు పూర్తికావడంతో... మరో ఐదు రోజులు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటి వరకూ 21 సంస్థలు బిడ్ దాఖలు చేసినట్లుగా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తెలిపింది. ఐదు రోజుల పొడిగింపు ఇవ్వడంతో ఈ నెల 20 మధ్యాహ్నం మూడు గంటల వరకూ బిడ్ వేసేందుకు చాన్స్ ఉంది. స్టీల్ ప్లాంట్ బిడింగ్ లో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ఇరవై కిలోమీటర్ల పాటు ఉక్కు పరిశ్రమ కార్మికులతో ర్యాలీ చేసిన ఆయన... రెండు సీల్డ్ కవర్లలో బిడ్ పత్రాలు దాఖలు చేశారు. క్రౌడ్ ఫండింగ్ విధానం ద్వారా ప్రజల మద్దతుతో స్టీల్ ప్లాంట్ మూలధనం సేకరిస్తామని లక్ష్మీనారాయణ తెలిపారు. నెలకు రూ. 850 కోట్లు ఉంటే స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుంటుందన్నారు. స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ ఎదుట నుంచే విరాళాలు సేకరిస్తామన్నారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుంది. అయితే ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలుపై కేంద్రం విడుదల చేసిన ఉత్తర్వులు అది సాధ్యంకాదని చెబుతున్నాయి. ఏ రాష్ట్ర ప్రభుత్వం లేదా ఇతర ప్రభుత్వ సంస్థ... కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కొనడం కుదరదని కేంద్రం నిబంధన పెట్టింది. స్టీల్ ప్లాంట్ ను ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కొనడానికి ముందుకొచ్చినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణ ప్రయత్నాలకు కేంద్రం మరోసారి అడ్డుకట్ట వేసిందనే ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరణ, ప్రైవేటీకరణపై 2022లో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణపై కేంద్రం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోయినా... ప్రైవేటీకరణపై ముందుకు వెళ్తామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ఈవోఐ బిడ్డింగ్ కు ఇంట్రెస్ట్ చూపించింది. సింగరేణి అధికారులు విశాఖ స్టీల్ ప్లాంట్ అధికారులతో సమావేశం అయ్యి బిడ్డింగ్ వివరాలు సేకరించారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో తెలంగాణ కొనుగోలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఒక వేళ తెలంగాణ కేంద్రం అనుమతి కోరితే అవకాశం ఉండవచ్చని సీనియర్ అధికారులు అంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వార్ నడుస్తున్న కారణంగా ఇందుకు కేంద్రం అనుమతి ఇచ్చే అవకాశంలేదని సమాచారం.విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్ లో తెలంగాణకు చెందిన సింగరేణి సంస్థ ఇంకా బిడ్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. బిడ్ దాఖలు సమయాన్ని పొడిగించినట్లు స్టీల్ ప్లాంట్ అధికారులు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఈవోఐ బిడ్ దాఖలుకు ఆరు అంతర్జాతీయ స్టీల్ ఎక్స్ పోర్టర్స్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ సంస్థ కూడా దరఖాస్తు చేసుకున్నట్లుగా సమాచారం. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆ సంస్థకు చెందిన ప్లాంట్లు మూతపడ్డాయి. దీంతో మూలధనం కింద నిధులు సమకూర్చి స్టీల్ తీసుకోవడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఉక్రెయిన్ సంస్థ జె.ఎస్.పి.ఎల్... పెంతర్ బ్రాండ్ వేసుకుని ఉక్కు అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతోంది. అలాగే జేఎస్.డబ్ల్యూ, ఎంఎస్ అగర్వాల్, వైజాగ్ ప్రొఫైల్ , నారాయణ ఇస్పాత్ వంటి పలు సంస్థలు ఈవోఐ బిడ్ లు దాఖలు చేశాయి.

# 2014 కూటమి మళ్లీనా

**విజయవాడ:**

బీజేపీ అటా.. ఇటా అన్న అనుమానాలు పటాపంచలైపోతున్నాయి. సీఎం రమేష్, సుజనా చౌదరి వంటి తెలుగుదేశం పార్టీ నుంచి బీజేపీ గూటికి చేరిన నాయకులు అన్యాపదేశంగానైనా ఏపీలో తెలుగుదేశం తో బీజేపీ పొత్తు ఖాయమన్న సంకేతాలు ఇస్తున్నారు. తాజాగా పీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు ఏపీలో బీజేపీ తెలుగుదేశం, జనసేనలు కూటమిగా ఏర్పాటు అనివార్యమన్న సంకేతాలు ఇచ్చారు.ఇంతకీ ఆయన ఏమన్నారంటే వచ్చే ఏడాది ఏపీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ కూటమే అని. అంటే ప్రస్తుతం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న బంధం కారణంగా బీజేపీ, వైసీపీల కూటమి అని జనం పొరపడతారన్న అనుమానం ఆయనకే వచ్చిందో ఏమో.. వెంటనే రాష్ట్రంలో జగన్ పాలనపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో రాష్ట్రంలో జనసేన, బీజేపీ మిత్ర పక్షాలన్న సంగతినీ గుర్తు చేశారు. అంటే బీజేపీ జనసేనతోనే ఉంటుందన్నది ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారు. అయితే ఆ జనసేన ఇప్పటికింకా అధికారికంగా ప్రకటించకపోయినా.. తెలుగుదేశం పార్టీతో జట్టు కట్టడం ఖాయమన్న సంకేతాలను విస్పష్టంగా ఇచ్చింది. ఇస్తోంది కూడా.పొత్తు, సీట్ల సర్దుబాటు వంటి విషయాలపై జనసేనాని పవన్ కల్యాణ్ అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయకపోయినా.. గౌరవానికి భంగం కలగని రీతిలో పొత్తులు ఉంటాయని పదే పదే చెప్పడం, అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ చీలనివ్వను అంటూ పదే పదే చెప్పడం వెనుక ఆయన ఉద్దేశం తెలుగుదేశంతో పొత్తు ఉంటుందనే అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రమేష్ బీజేపీ కూటమిదే ఏపీలో అధికారం అనడం అంటే తెలుగుదేశం, జనసేనతో కలిసే బీజేపీ నడుస్తుందని చెప్పడమేనని విశ్లేషిస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో జగన్ పాలన అత్యంత దారుణంగా ఉందని విమర్శలు గుప్పించారు. మొత్తం మీద ఏపీలో బీజేపీ తెలుగుదేశంతో జట్టు కడుతుందా.. కట్టదా అన్నది పక్కన పెడితే.. ఆ పార్టీతో యుద్ధం చేయాలన్న ఉద్దేశం ఎంత మాత్రమూ లేదని, ఇటీవలి కాలంలో ఆ పార్టీ రాష్ట్ర నేతల స్వరంలో వచ్చిన మార్పును బట్టి ప్రస్ఫుటంగా అర్థమౌతోంది. మొన్న మొన్నటి వరకూ తెలుగుదేశంపై విమర్శలతో విరుచుకుపడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఇటీవలి కాలంలో ఆ విమర్శల బాణాలను అధికార వైసీపీపై ఎక్కుపెట్టడం, ఇటీవల జనసేనాని హస్తిన పర్యటన అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ తన వాణిని తెలుగుదేశం పార్టీకి అనుకూలంగానే వినిపించడం వంటి వాటిని గమనిస్తే ఏపీలో రాజకీయ సమీకరణాలలో గుణాత్మక మార్పు గోచరించక మానదు.సీఎం రమేష్ మాటలు, వ్యాఖ్యలు కూడా రానున్న రోజులలో కమలం ప్రభుత్వ వ్యతిరేక స్టాండ్ ను మరింత గట్టిగా వినిపించే అవకాశాలే ప్రస్ఫుటంగా ఉన్నాయన్న సంగతిని తేటతెల్లం చేస్తున్నాయి.

# టిప్ టాప్ గా వచ్చి మర్డర్..

**లక్నో:**

గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌తో పాటు అతని సోదరుడు అష్రఫ్ హత్య యూపీలోనే కాదు. దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశమైంది. మీడియాతో మాట్లాడుతుండగానే పాయింట్ బ్లాంక్‌లో కాల్చి పారేశారు ముగ్గురు దుండగులు. వెంటనే పోలీసులు వాళ్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే...అంత మంది పోలీసులుండగా వాళ్లు అంత ధైర్యంగా ఎలా చంపగలిగారు..? అన్నదే అనుమానాస్పదంగా ఉంది. అంత దగ్గరకు వచ్చే వరకూ పోలీసులు పట్టించుకోలేదా..అన్న వాదనలూ వినిపిస్తున్నాయి. కానీ...ఆ ముగ్గురు నిందితులు చాలా ప్రీప్లాన్డ్‌గా ఈ మర్డర్ చేసినట్టు విచారణలో తేలింది. హత్య చేయాలని ప్లాన్ చేసిన వెంటనే పోలీసుల దగ్గరి వరకూ వెళ్లాలంటే ఏం చేయాలని ఆలోచించారు. జర్నలిస్ట్‌లకైతే ఈజీ యాక్సెస్ ఉంటుందని అదే వేషంలో వచ్చారు. ఎక్కడా అనుమానం రాకుండా ఫేక్ ఐడీ కార్డులు తయారు చేసుకున్నారు. వెంట ఓ కెమెరా కూడా తెచ్చుకున్నారు. జర్నలిస్ట్‌లు ఎలా బిహేవ్ చేస్తున్నారు..? డౌట్ రాకుండా ఎలా కవర్ చేసుకోవాలి..? అని తెలుసుకున్నారు. అతిక్‌పైనా ఓ కన్నేసి ఉంచారు. మీడియాతో ఎలా మాట్లాడుతున్నాడో గమనించారు. కరెక్ట్ టైమ్ కోసం వేచి చూశారు. ఎప్పుడైతే ప్రయాగ్ రాజ్‌లోని హాస్పిటల్‌కి అతిక్, అష్రఫ్‌లను తీసుకొచ్చారో వెంటనే అలెర్ట్ అయ్యారు. మీడియా వాళ్లు చేసినట్టే హడావుడి చేశారు. నీట్‌గా టక్ చేసుకుని ఐడీ కార్డులు మెడలో వేసుకున్నారు. గన్స్ మాత్రం టక్ లోపల దాచేశారు. అతిక్ దగ్గరకు వెళ్లి ఏదో ప్రశ్న అడుగుతున్నట్టుగా నటించి వెంటనే షర్ట్‌లోపల నుంచి తుపాకీ తీసి కాల్చేశారు. నేరుగా అతిక్ తలకే గురి పెట్టి షూట్ చేశారు. ముగ్గురు నిందితులు దాదాపు 20 రౌండ్ల కాల్పులు జరిపారు. ఇక్కడ మరో డౌట్ ఏంటంటే పోలీసులు ఈ నిందితులపై అసలు కాల్పులే జరపలేదు. అతిక్, అష్రఫ్ స్పాట్‌లోనే ప్రాణాలొదిలారు. ఆ తరవాత ముగ్గురు నిందితులనూ అరెస్ట్ చేశారు. వాళ్ల నుంచి ఫేక్ మీడియా ఐడీ కార్డులు, మైక్రోఫోన్, కెమెరా స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పులు జరిపే క్రమంలోనే ఓ నిందితుడికి కాల్లోకి తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. అతిక్‌ను చంపినందుకు ఎలాంటి రిగ్రెట్ లేదని నిందితులు చెప్పినట్టు సమాచారం. ఈ నేరం చేసినందుకు ఉరి శిక్ష వేసినా సిద్ధమే అని తేల్చి చెప్పినట్టు తెలుస్తోంది. తాము చేసిన పని సరైందే అని చాలా గట్టిగా వాదిస్తున్నారట. “హద్దులన్నీ దాటారు. ఇక తట్టుకోలేకపోయాం. అందుకే చంపేశాం” అని చెబుతున్నారు. అయితే ఎవరూ ఈ హత్య చేయించారన్న విషయం మాత్రం ఇంకా తేలాల్సి ఉంది. మొత్తం ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వీళ్లు ముగ్గురూ ఈ హత్యను మతంతో ముడి పెట్టారు. “మేం చేసింది ధర్మమే. అన్యాయాన్ని అంతం చేశాం. దీనిపై మాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. మమ్మల్ని ఉరి తీస్తారని చెప్పినా నవ్వుకుంటూ లోపలకు వెళ్లిపోతాం. మేం చేయాల్సిన పనిని పూర్తి చేశామంటున్నారు- నిందితులు

# యధేచ్చాగా మట్టి తరలింపు

**పిఠాపురం**

పిఠాపురం నియోజకవర్గంలోని అధికార పార్టీ అండదండలతో పలు ప్రాంతాల్లో మట్టి వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుంది.. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతు మరోపక్క మితిమీరిన తిప్పర్ల వేగంతో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కుమారపురం పెద్ద చెరువులో తవ్వకాలు జరిపి గత సంవత్సరంలో నిల్వ ఉంచిన మట్టిని వారం రోజులుగా పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమ రవాణా చేపడుతున్నారు.
పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని టిప్పర్లలో లోడ్ చేయించి, మితిమీరిన వేగంతో వెళ్ళడంతో ఇళ్లలోకి దుమ్ము, ధూళి చేరడంతోనే కాకుండా ఇంట్లోకి అదురు రావడంతో భయాందోళనకు గురవుతున్నమని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...గత ఏడాదే మట్టి తవ్వకాలు నిలిపివేయాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారని..అయిన అదేమీ పట్టనట్లుగా మట్టి దందా రెచ్చిపోతుంది..పిఠాపురం మండలం పలు గ్రామాలలో అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నేతలే పంచాయతీ ఆదాయానికి లక్షలలో గండి కొడుతున్నారని గ్రామస్తులు బాహాటంగా మండిపడుతున్నారు.పిఠాపురంలో పలు గ్రామాలు మట్టి దందాకు అడ్డాలుగా మారాయి.. అయినప్పటికీ ఏ అధికారి సైతం ఇక్కడ అడుగుపెట్టడం కాదు కదా చూడడం లేదు.. అధికారులు సైతం పట్టించుకో కపోవడంపై వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అయితే ఈ గ్రామాల నుంచి ట్రాక్టర్లు, టిప్పర్లు వెళ్లడంతో రోడ్లు గుంతల మాయంగా మారిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి మట్టి రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుం ్నారు.

## టీపీసీసీ ఛీఫ్ రేవంత్ సమక్షంలో చేరికలు

**హైదరాబాద్**
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆరెస్ నేతలు నిర్మల్ జిల్లా జెడ్పీటీసీ ఫోరమ్ అధ్యక్షుడు, సారంగాపూర్ జెడ్పీటీసీ పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. సోమవారం నాడు తన జూబ్లీహిల్స్ నివాసంలో కండువా కప్పి వారిని పార్టీలోకి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## మర్రిగూడ అసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలి

**నల్గొండ**
నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్పు చేయాలని కోరుతూ సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఉప ఎన్నికల్లో మంత్రి హరీష్ రావు స్పష్టమైన హామీ ఇస్తూ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలుగా తీర్చిదిద్దుతారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన స్వలాభం కోసం రాజకీయ కుట్రతో చౌటుప్పల్కు తరలించారు. దీనిని నిరసిస్తూ మర్రిగూడ మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష మర్రిగూడ మండల ప్రజలు చేపట్టారు.

## పెద్దపెల్లి జిల్లాలో మొదలైన భట్టి పాదయాత్ర

**పెద్దపల్లి**
పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలం ఎల్లంపల్లి మీదుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూర్మూరు చేరింది. ఈరోజు ఉదయం మూర్మూర్ గ్రామం నుంచి పాదయాత్ర మొదలైంది. బట్టి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో సిఎల్పీ నేత బట్టి వెంట పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓూ. రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాద యాత్ర మూర్మూర్, గొల్లపల్లి, బ్రాహ్మణపల్లి మీదుగా ఆకనపల్లి అటు తర్వాత పుట్లూరు గుడిపల్లి జయ్యారం మీదుగా ఈరోజు రాత్రి ధర్మపూరి నియోజకవర్గంలోని రచ్చపల్లి గ్రామానికి చేరనుంది. కాగా బట్టి ఈ రోజు రాత్రి రచ్చపల్లిలో బస చేసి మంగళవారం ధర్మపురి నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ కొనసాగించే అవకాశం ఉంది.

## నకిలీ ఐస్ క్రీం సెంటర్ పై దాడి..కేసు నమోదు

**రంగారెడ్డి**
సైబరాబాద్ పేట్ బషీరాబాద్ పి.యస్ పరిధి పద్మారావ్ నగర్ ఫేస్ 2 లో నిభందనలకు విరుద్దంగా నడుస్తున్న నకిలీ ఐస్ క్రీం సెంటర్ పై పోలీసులు దాడి జరిపారు. తరువాత కేసు నమోదు చేసారు.చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా తినే ఐస్క్రీమ్ రంగురంగుల కలర్స్ తో ఆకర్షిస్తుంది.. ఈ ఐస్క్రీమ్ పిల్లల ఆరోగ్యాన్ని నష్టవరుస్తుందని ఎంతమందికి తెలుసు. కానీ ఆ ఐస్క్రీమ్ సరైందా లేక నాసిరకమయిన వస్తువులు తో తయారు చేసిందా అనేది తెలియదు. ముక్కు పచ్చలారని చిన్నారుల జీవితాలతో ఆటలు ఆడుతున్న ఐస్ క్రీం ముఠా తయారి కేంద్రాలపై పేటబషీరాబాద్ పోలీసులు ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. పద్మానగర్ ఫేస్ 2లో నిబంధనలు విరుద్ధంగా ఇళ్ల మధ్యలో రహస్యంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఓ ఐస్క్రీమ్ తయారీ నిర్వాహకులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## అగ్ని ప్రమాదంలో వ్యక్తి మృతి

**పుంగనూరు**
పుంగనూరు మండలం సింగిరిగుంట పంచాయతీ మార్లపల్లెలోని ఓ ఇంట్లో సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. నిరంజన్ అనే వ్యక్తి చనిపోయినట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. దోమల నివారణ కాయిల్ ద్వారా మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. మతిస్థిమితం లేని కారణంగా నిరంజన్ మృతి చెందాడు. ఇంట్లోని వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మృతదేహాన్ని స్థానిక పోలీసులకు అప్పగించారు.

## అమిత్ షా హైదరాబాద్ టూర్ ఖరారు

**హైదరాబాద్**
తెలంగాణలో బీజేపీ రాజకీయ కార్యకలాపాలను వ్యూహాత్మకంగా, వేగంగా అమలు చేస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో అసంతృప్తితో బయటకు వచ్చిన వారిని పార్టీలో చేర్పించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్ షా పర్యటన ఖరారు అయింది. ఏప్రిల్ 23న ఆయన హైదరాబాద్ కు వచ్చేలా షెడ్యూల్ ఖరారు అయింది. ఈ క్రమంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో భారీ బహిరంగ సభకు తెలంగాణ బీజేపీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభలో అమిత్ షా కీలకమైన ప్రకటనలు చేస్తారని సమాచారం.

## కాలేజ్ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

**నెల్లూరు**
నెల్లూరు కనపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లో కాలేజీ విద్యార్థినిని ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి గర్భవతిని చేసి ఆమె మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలంటూ బిజెవైఎం నాయకులు ధర్నా చేపట్టారు. కాలేజీ యాజమాన్యం బయటికి రావాలంటూ నినాదాలు చేస్తూ కాలేజీ గేటును తోసుకుంటూ లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు పోలీసులు అడ్డుకుని సర్దు చెప్పే ప్రయత్నం చేశారు.

# ఇక అంబటి పొలిటికల్ ఇన్నింగ్స్

**గుంటూరు:**



అంబటి రాయుడు ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన దేశంలో సినిమా, క్రికెట్ స్టార్లకు ఉన్నంత క్రేజ్ ఎవరికీ ఉండదు. ఇక లోకల్ టాలెంటెడ్ ప్లేయర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అంబటి రాయుడు.. అనుకున్న విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోయాడు. కెరీర్లో వేసిన అనేక తప్పటడుగులు..రిటైర్మెంట్ల ప్రకటనలు.. వివాదాలు ఇలా అనేక మజిలీల తర్వాత ఇప్పుడు ఆయన చూపు పొలిటికల్ కెరీర్ వైపు పడింది. ప్రస్తుతం ఐపీఎల్ అయిన తర్వాత ఆయన గేమ్ నుంచి పూర్తిగా రిటైర్మెంట్ తీసుకుని రాజకీయాల వైపు చూడాలని అనుకుంటున్నరు. ఈ విషయాన్ని ఆయనే చెబుతున్నారు. గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఇదే ఉత్తమ మార్గం అనుకుం టున్నానని కొందరిని కలిసిన తర్వాత తుది నిర్ణయం చెబుతా నంటున్నారు. ఏ పార్టీలో చేరాలన్నది కూడా అప్పుడే తెలుస్తుంది' అని రాయుడు చెప్పాడు. హైదరాబాద్లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తెలంగాణలో కాకుండా ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. అయితే ఏ పార్టీ అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, టీడీపీలు అంబటి రాయుడు పార్టీలో చేరుతానంటే ఖచ్చితంగా ఆహ్వానిస్తాయి. కానీ పోటీ చేయడానికి టిక్కెట్ కేటాయించడం మాత్రం కష్టమని చెబుతున్నారు. ఎందుకంటే రెండు పార్టీల్లో కష్టపడిన నేతలు ఉన్నారు. రాత్రికి రాత్రి వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం సాధ్యం కాదు. క్రికెటర్ ఉన్న క్రేజ్ ను ఉపయోగించుకోవాలని అనుకుంటారు కానీ.. అలా ఓట్లు పడతాయని మాత్రం అనుకోరు. అందుకే అంబటి రాయుడు ఆయా పార్టీలో చేరినంత మాత్రాన వెంటనే టిక్కెట్ లభించడం కష్టం. అయితే బీఆర్ఎస్ నుంచి అంబటిరాయుడు ఆఫర్ వెళ్లినట్లుగా చెబుతున్నారు. బీఆర్ఎస్ ఏపీ ప్రెసిడెంట్? తోట చంద్రశేఖర్.. బీఆర్ఎస్లో చేరి గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేయాలని ఆహ్వానించినట్లుగా చెబుతున్నారు. అయితే అంబటి ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. అంబటి రాయుడు దూకుడైన మనస్థత్వం ఉన్న వ్యక్తి. వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. తర్వాత మారుస్తారు. క్రికెటర్ గా ఆయన తీసుకున్న నిర్ణయాలే కెరీర్ ను డ్యామేజ్ చేశాయి. బీసీసీఐకి పోటీగా పెట్టిన లీగ్ లో చేరి.. చాలా కాలం సమయం వృధా చేసుకున్నారు. తర్వాత మళ్లీ బీసీసీఐ పరిధిలోకి వచ్చినా అనవసర ఆగ్రహాలతో చాలా సార్లు అవకాశాలు కోల్పోయారు. ఓ సారి రిటైర్మెంట్ కూడా ప్రకటించేశారు. కానీ మళ్లీ ఆటలోకి వచ్చారు. అలా అనేక పరిణామాలతో ఆయన తీరు కాస్త వివాదాస్పదంగా ఉంటుంది. ఆయన రాజకీయాల్లో ఇలా ఉంటే... ఏ పార్టీలోనూ నిలకడగా ఉండలేరని.. క్రికెటర్ గా కంటే వేగంగా పొలిటికల్ కెరీర్ ముగిసిపోతుందని అంచనా వేస్తున్నారు.

# నెల్లూరు కాలేజ్ ప్రేమ వ్యవహారంలోకొత్త ట్విస్ట్...

**నెల్లూరు:**

నెల్లూరు జిల్లాలో కాలేజీ హాస్టల్ రూమ్ లోనే ఓ విద్యార్థినికి అబార్షన్ కావడం తోపాటు ఆ అమ్మాయి ప్రాణం పోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రేమ వ్యవహారమే ఇందుకు కారణం అని తెలుస్తోంది. ప్రేమికుడు మోసం చేయడం, గర్భం వచ్చినా పట్టించుకోకపోవడం, తనకు తెలియదంటూ తప్పించుకు తిరగడంతో.. చేసేదేం లేక ఆ అమ్మాయి సొంత వైద్యం చేసుకుంది. తెలిసీ తెలియకుండా మందులు వాడటంతో కాలేజీ హాస్టల్ లోనే అబార్షన్ అయింది. పిండం బయటకు వచ్చింది. అయితే ఆగకుండా రక్తస్రావం కావడంతో వెంటనే కాలేజీ స్టాఫ్ ఆ అమ్మాయిని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఆ అమ్మాయి చనిపోయింది. నెల్లూరు జిల్లా ప్రియదర్శిని కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న మృతురాలి స్వస్థలం మర్రిపాడు. పక్కనే ఉన్న అనంతసాగరం మండలం లింగంగుంటకు చెందిన శశి అనే డ్రైవర్ తో ఆమెకు పరిచయం ఏర్పడింది. సదరు శశి.. ప్రియదర్శిని కాలేజీలో ప్రిన్సిపల్ కారు డ్రైవర్ అనే ప్రచారం జరుగుతోంది. అయితే స్టాఫ్ ఈ విషయాన్ని ధృవీకరించలేదు. శశి ప్రవర్తన సరిగా ఉండదని, గతంలో అనంత సాగరం ఎస్సై కూడా ఓసారి ఈవ్ టీజింగ్ కేసులో కౌన్సెలింగ్ ఇచ్చాడని తెలుస్తోంది. ఆ తర్వాత కాలేజీలో అమ్మాయితో పరిచయం పెంచుకుని శారీరకంగా దగ్గరయ్యాడు. ఫలితంగా ఆమె గర్భం దాల్చింది. ఆ తర్వాత శశి ఆమెను పట్టించుకోవవడం మానేశాడు. అబార్షన్ చేయించుకుంటాను అన్నా కూడా సహకరించలేదు. దీంతో ఆమె తనలో తానే కుమిలిపోయింది. తల్లిదండ్రులకు విషయం చెప్పలేక, సొంతగా ఆస్పత్రికి వెళ్లలేక ఇబ్బంది పడింది. తీరా ఆరో నెల గర్భం వచ్చాక అబార్షన్ కోసం ప్రయత్నించినట్టు, అది వికటించి ఆమె చనిపోయినట్టు తెలుస్తోంది. శశిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు మొదలు పెట్టారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా.. కాలేజీ యాజమాన్యం విషయాన్ని దాచిపెట్టిందని అంటున్నారు. కాలేజీ తరపున ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. కాలేజీకి సంబంధించిన విద్యార్థిని చనిపోయిందని, ఆమె తల్లిదండ్రులు కాలేజీకి రావడంతో అసలు విషయం బయటకొచ్చింది. తల్లిదండ్రులకు ఆమె ఒక్కతే కుమార్తె కావడంతో వారిని ఎవరూ ఓదార్చలేక పోతున్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు కూడా మీడియాకు కనిపించకుండా రహస్య ప్రదేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నెల్లూరు ప్రైవేట్ కాలేజీలో ఈ ఘటన జరగడంతో ఒక్కసారి గా విద్యాసంస్థల నిర్వాహకులు షాకయ్యారు. కాలేజీ హాస్టల్ లో ఇలాంటి ఘటన జరగడంతో.. అసలు కాలేజీలో ఎలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయనే అనుమానాలు మొదలయ్యాయి. ప్రేమ వ్యవహారాలు కాలేజీల్లో సహజమే అయినా.. శారీరకంగా దగ్గరవడం, ఆ తర్వాత అబార్షన్ అనే సరికి తల్లిదండ్రులు కూడా ఉలిక్కిపడుతున్నారు. విషయం బయటకు రావడంతో ప్రియదర్శిని కాలేజీ వద్దకు వచ్చి విచారణ జరుపుతున్నారు. తమ పిల్లలను కొంతమంది ఇంటికి తీసుకెళున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే నెల్లూరు జిల్లాకు కొత్త ఎస్పీగా తిరుమలేశ్వర్ రెడ్డి వచ్చారు. ఆయన చార్జ్ తీసుకున్న తర్వాత తొలి సంచలన కేసుగా ఈ వ్యవహారం తెరపైకి వచ్చింది. మరి దీనిపై పోలీసులు ఎలాంటి వివరణ ఇస్తారో వేచి చూడాలి.

# భయ పెడుతున్న మరణాలు

**గుంటూరు:**

ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుంచి 30 ఏళ్ల వయసు వారు గుండెపోటు బారిన పడి మరణిస్తున్నారు. డ్యాన్స్ చేస్తూనో, కాలేజీలో స్నేహితులతో కబుర్లు చెబుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఒకప్పుడు యాభై ఏళ్లు దాటిన వారిలో గుండెపోటు, ఇతర గుండె సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తేవి. కానీ ఇప్పుడు యువత కూడా గుండె జబ్బుల ప్రమాదంలో పడింది. ఎక్కడికక్కడ నడుస్తూ, పని చేసుకుంటూనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఓ ఎనిమిదో తరగతి విద్యార్థి హాస్టల్ లోనే గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ఎస్సీ హాస్టల్ లో ఉంటున్న ఓ 13 ఏళ్ల బాలుడు ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అప్పటివరకు బాగున్న బాలుడు భోజనం చేసిన తర్వాత నుంచి ఛాతీలో నొప్పిగా ఉందని, ఊపిరాడడం లేదని తన స్నేహితులతో చెప్పాడు. వెంటనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అయితే విద్యార్థుల ద్వారా విషయం తెలుసుకున్న అధికారులు బాలుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలపగా వెంటనే వారు ఆస్పత్రికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ రోదిస్తున్నారు. బాగా చదువుకొని తమకు చక్కగా చూసుకుంటాడని అనుకున్న కొడుకు చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం ఏంటా అని కన్నీరుమున్నీరవుతున్నారు. గుండెపోటు రావడానికి ప్రధాన కారణం రక్తనాళాల్లో రక్తప్రసరణకు అడ్డంకులు ఏర్పడడం, రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం జరిగితే గుండె సరిగా రక్త సరఫరా చేయలేదు. దీనివల్ల గుండెపోటు వస్తుంది. ప్రపంచంలో గుండె జబ్బుల కారణంగా ప్రతి ఏటా 17 మిలియన్లకు పైగా వ్యక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో ఐదవ వంతు మమరణాలు సంభవిస్తున్నది మనదేశంలోనే. హృదయ సంబంధ వ్యాధులు అనేక రకాలుగా ఉంటాయి అధిక రక్తపోటు వల్ల కలిగేవి, అరిథ్మియా, హృదయ ధమని వ్యాధి ఇలా రకరకాలుగా రక్తనాళాల్లో ఇబ్బందులను కలుగ చేసే జబ్బులు ఉన్నాయి. ఏదేమైనా చివరకు జరిగేది గుండెపోటు రావడమే. అయితే గుండెపోటు వచ్చే ముందు కొన్ని ప్రారంభ లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చాలామంది తేలిగ్గా తీసుకుంటారు.

1. ఛాతి నొప్పి వస్తూ పోతూ ఉంటుంది.
2. శ్వాస సరిగా ఆడదు.
3. చేయి లేదా భుజం నొప్పి వేధిస్తూ ఉంటుంది.
4. బలహీనంగా ఉన్నట్టు అనిపిస్తుంది.

ఈ లక్షణాలు గుండెపోటు రావడానికి కొన్ని వారాలు లేదా రోజులు ముందు జరగవచ్చు. కొందరి విషయంలో గంటల ముందు కూడా ఇవి కనిపించే అవకాశం ఉంది. మెడ గట్టిగా పట్టేయడం, భుజం నొప్పి, అజీర్ణం, అలసట, చల్లని చెమటలు పట్టడం కూడా గుండెపోటు రాకకు ముందస్తు సంకేతాలే. అలాగే మానసిక ఆందోళన, ఏదో వినాశనం జరగబోతుంది అంటూ వచ్చే ఆలోచనలు, గుండె దడ, శ్వాస సరిగా ఆడక పోవడం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన లక్షణాలు. ఇక్కడ చెప్పినవన్నీ రోజుల్లో కాసేపు వచ్చి పోతుండటంతో ఎక్కువమంది వీటిని తేలిగ్గా తీసుకుంటారు. ఇవి కొన్ని నిమిషాల పాటు లేదా సెకండ్ల పాటు కనిపించినా కూడా గుండె వైద్యులను కలిసి పరిస్థితిని వివరించడం చాలా ముఖ్యం.

## స్పందన పిర్యాదులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలి-ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి

**నెల్లూరు**
ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా స్పందన కార్యక్రమంలో పిటిషన్ దారుల సమస్యలను నెల్లూరు జిల్లా నూతన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పరిశీలించారు.
సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే స్పందన కార్యక్రమనికి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి అర్జీదారులు తమ సమస్యలను చెప్పుకొవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చారు, దీనిలో భాగంగా కొన్ని పిటిషన్లు ను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు, అర్జీదారులు చెప్పే సమస్యలను ఓపిగ్గా విని అర్జీదారుల సమస్యలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం యధావిధిగా ఏర్పాటు చేశారు...

## కారు బోల్తా-వ్యక్తి దుర్మరణం

**అనంతపురం**
అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రం లో దేవరకొండ మీద దర్శనానికి వెళ్లి వస్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో కారు లో ప్రయాణిస్తున్న ఉమాపతి అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మృతుడు అనంతపురం నగరానికి చెందిన విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ గా గుర్తించారుర. పోలీసులు సంఘట స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## తిరుమలలో తగ్గిన భక్తజనం

**తిరుపతి**
సోమవారం నాడు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్న వారు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన ఇబ్బంది లేకుండా పోయింది.దు. తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ చాలా వరకూ తగ్గిపోయింది. దీంతో భక్తులను క్యూలైన్లలో వేచి ఉంచకుండా నేరుగా స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు. ఇక ఆదివారం శ్రీవారిని 76,201 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.98 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. శ్రీవారికి 28,587 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జిల్లాకు ఘనకీర్తిని తేవాలి

**నారాయణపేట**



కృషి పట్టుదల ఏకాగ్రత తో దేనినైనా సాధించ వచ్చునని ముక్యంగా చదువు తోపాటు సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడే బాధ్యత నేటి యువత దేనని జిల్లాకు ఘన కీర్తిని తేవాలని రాష్ట్ర బిజేపీ నాయకులు యస్ యస్ కె సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగురావ్ నామాజి అన్నారు పట్టణంలోని 16వ వార్డు కు చెందిన విద్యార్థి లంకాపురి హరీష్ ఇస్రోకు ఎంపికయ్యి .ఆల్ ఇండియా స్థాయిలో 6వ ర్యాంకు సాధించి, ఇస్రోకు ఎంపికైన సందర్భంగా నాగురావ్ నామాజి తన స్వగృహంలోహరీష్ ను శాలువా జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజి హన్మంతు రావు చామకుర, బసుదే ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## విశాఖ చందనోత్సవం ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ సమీక్ష

**విశాఖపట్నం**
. విశాఖ చందనోత్సవం ఏర్పాట్ల నేపద్యంలో అధికారులు ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.చందనో త్సవానికి భక్తులతో పాటు వచ్చే చిన్నారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్న అంశాలపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సింహగిరిపై దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహించా రు.చిన్న పిల్లలకు ఎటువంటి అసౌక ర్యం కలిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ చైర్మన్ కేసరి అప్పారావు స్పష్టం చేశా రు.పిల్లలకు సంబంధించి దర్శనాలు సమయంలో మౌళిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చెయ్యాలని సూచించారు.

## విశాఖ చందనోత్సవం ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ సమీక్ష

**విశాఖపట్నం**

విశాఖ చందనోత్సవం ఏర్పాట్ల నేపద్యంలో అధికారులు ఏర్పాట్లపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.చందనో త్సవానికి భక్తులతో పాటు వచ్చే చిన్నారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్న అంశాలపై చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సింహగిరిపై దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహించా రు.చిన్న పిల్లలకు ఎటువంటి అసౌక ర్యం కలిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ చైర్మన్ కేసరి అప్పారావు స్పష్టం చేశా రు.పిల్లలకు సంబంధించి దర్శనాలు సమయంలో మౌళిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చెయ్యాలని సూచించారు.

# రెండో రాజధానికి బీఆర్ఎస్ అంగీకారమా...

**హైదరాబాద్:**

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ప్రకాష్ అంబేద్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ కన్న కలలను నిజం చేయాలని ఆయన మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ అన్నారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రెండో రాజధాని కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ బలంగా కోరేవారన్నారు. కేసీఆర్ సమక్షంలో చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీఆర్ఎస్ స్ట్రాటజీలో భాగం అవుతాయా అన్న చర్చ ప్రారంభమయింది. దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా రోజులుగా వస్తున్నదే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రోద్యమ కాలంలోనే ఈ మాట చెప్పారన్న ప్రచారం ఉంది. హైదరాబాద్ ను సెకెండ్ కేపిటల్ చేయాలంటూ థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకం 11వ అధ్యాయంలో అంబేద్కర్ రాశారు. ఈ పుస్తకం 1955లో ప్రచురితమైనప్పుడు జనం అంబేద్కర్ వాదనతో ఏకీభవించారు అయితే అది కార్యరూపానికి నోచుకోలేదు. తర్వాత మరుగున పడిపోయింది. ఇటీవలి కాలంలో మారిపోతున్న రాజకీయ ప్రాధాన్యలతో ఉత్తర దక్షిణ తారతమ్యాలను పోగొట్టేందుకు సెకెండ్ కేపిటల్ ఒకటి కావాలన్న అభిప్రాయం చాలా రోజులుగా ఉంది. ప్రకాష్ అంబేద్కర్ వ్యాఖ్యలతో మరింత విస్తృతంగా చర్చ ప్రారంభమయింది. దక్షిణాదిన సౌతిండియాలో ఒక కేపిటల్ ఏర్పాటు చేయాలన ప్రస్తావన వచ్చినప్పుడు రెండు మూడు నగరాల పేర్లు తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ తో పాటు బెంగళూరు చెన్నై మహానగరాల పేర్లు కూడా వినిపించాయి. అయితే వాతావరణ సమతౌల్యత విషయంలో అందరూ హైదరాబాద్ కే మొగ్గు కనిపించింది. ల్యాండ్ లాక్డ్ ప్రదేశమైన హైదరాబాద్ కు సెక్యూరిటీ రిస్క్ లేదు. ఏ నగరంతో పోల్చుకున్నా భద్రతలో హైదరాబాద్ కు సాటి లేదు. ప్రకాశ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఢిల్లీ మన దేశ సరిహద్దుకు కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉంది. పాకిస్తాన్ దండయాత్రకు చాలా దగ్గరగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. హస్తినాపురి నగరం రోజురోజుకు కాలుష్య కాసారంగా మారిపోతోంది. చలికాలం వచ్చిందంటే చాలు పొల్యూషన్ తో జనం రోగాల బారిన పడుతున్నారు. కాలుష్యం ప్రజలినప్పుడల్లా కేపిటల్ మార్పుపై చర్చ జరుగుతోంది. ఆంగ్లేయుల కాలంలో రాజధానిని కోల్ కతాకు మార్చిన 1911లో మళ్లీ ఢిల్లీకి వచ్చేసింది. అప్పటి నుంచి ప్రతీ ఏటా ఢిల్లీపై వత్తిడి పెరుగుతూనే ఉంది. అందుకే సెకెండ్ కేపిటల్ కావాలన్న డిమాండ్ పెరుగుతోంది. హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చి సెకెండ్ కేపిటల్ గా ప్రకటించాలన్న ప్రతిపాదన చాలా రోజులుగా ఉన్నదే. బీజేపీ ఆ దిశగా ఆలోచిస్తే బావుంటుందన్న చర్చ చాలా రోజులుగా జరుగుతోంది. మోదీ అమిత్ షా అనుకుంటే ఆ పని చేయగలరన్న విశ్వాసమూ అందరికీ ఉంది. సెకండ్ క్యాపిటల్‌గా మారిస్తే బీఆర్ఎస్ అంగీకరించవచ్చు కానీ.. కేంద్ర పాలిత ప్రాంతం అంటే అంగీకరించే సమస్యే ఉండదు. అయితే ఇలాంటి డిమాండ్ బీఆర్ఎస్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలోనే వినిపించడం ఆశ్చర్యకరం. దీనిపై బీఆర్ఎస్ స్టాండ్ ను బట్టి తదుపరి అడుగులు ఉండే అవకాశం ఉంది.

# మహారాష్ట్రలో పెను విషాదం -11 మంది మృతి

**ముంబైయి**

మహారాష్ట్ర భూషణ్ అవార్డు ప్రదానోత్సవంలో తీవ్రమైన విషాదం నెలకొంది. నవీ ముంబయిలోని ఓ ఓపెన్ గ్రౌండ్లో ఆదివారం ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. విపరీతమైన ఎండ కారణంగా ఓపెన్ గ్రౌండ్ లో ఉన్న జనం డీహైడ్రేషన్ కు గురై ఏకంగా 11 మంది చనిపోయారు. మొత్తం 600 మంది వరకూ అస్వస్థతకు గురయ్యారు. చనిపోయిన వారిలో 8 మంది మహిళలు ఉన్నారు. ఎంతో మంది ఆస్పత్రిపాలు కాగా, వారి బ్లడ్ షుగర్ లెవెల్స్ బాగా పడిపోయాయని, మరికొంత మంది కార్డియాక్ సమస్యలు తలెత్తాయని స్థానిక వార్తా పత్రికలు రాశాయి. ఓపెన్ గ్రౌండ్లో వేలాది మంది జనం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ఎండలోనే కూర్చొని ఉన్నారు. నవీ ముంబయిలోని ఖార్ఘర్లో ఇంటర్నేషనల్ కార్పొరేట్ గ్రౌండ్ పార్క్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక కార్యకర్త దత్తాత్రేయ నారాయణ్ అలియాస్ అప్పాసాహెబ్ ధర్మాధికారికి వేలాది మంది మద్దతుదారులు ఈ కార్యక్రమానికి చేరుకున్నారు. శనివారం నుంచే కార్యక్రమంలో పాల్గొనేందుకు జనం రావడం ప్రారంభించారు. ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమానికి లక్షలాది మంది మద్దతుదారులు తరలివచ్చారు. మహారాష్ట్ర భూషణ్ సమ్మాన్ వేడుకలో ఎండ వేడిమి నుంచి రక్షించేందుకు ఎలాంటి షెడ్ ఏర్పాటు చేయలేదు. ప్రజలు డీహైడ్రేషన్ వల్ల అస్వస్థతకు గురైన వారిని వెంటనే వేదికకు సమీపంలో ఉన్న 30 మెడికల్ బూత్లకు తరలించారు. 13 మంది రోగులను ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్పించారు, వారి పరిస్థితి విషమంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్ర భూషణ్ అవార్డును ధర్మాధికారికి అందజేశారు. డాక్టర్ నారాయణ్ను అప్పా సాహెబ్ ధర్మాధికారి అని కూడా పిలుస్తారు. భారీ ఎత్తున తరలివచ్చిన సభను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ సామాజిక రంగంలో దత్తాత్రేయ నారాయణ్ చేస్తున్న కృషిని కొనియాడారు. నాగ్పూర్లో జరిగిన మహావికాస్ అఘాడి సమావేశం తర్వాత, ఉద్ధవ్ ఠాక్రే, అజిత్ పవార్ మరియు ఆదిత్య ఠాక్రే ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిశారు. ముగ్గురు నేతలు రోగుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ప్రజల ఆరోగ్యంపై పాలకులు సమాచారం తీసుకుంటున్నారని విపక్ష నేతలు అజిత్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే తీవ్రంగా విమర్శించారు. అమిత్ షా ముందుగానే బయలుదేరాలని భావించినందున ఆ కార్యక్రమాన్ని మధ్యాహ్నం నిర్వహించారా అని థాకరే ప్రశ్నించారు. మృతుల సంఖ్యను దాచిపెడుతున్నారని ప్రతిపక్ష నేత అజిత్ పవార్ ఆరోపించారు. వేసవి రోజుల్లో మధ్యాహ్నం కార్యక్రమం నిర్వహించడం నిర్వాహకుల తప్పు అని ఆరోపించారు. రోగుల సంఖ్య, మరణించిన వారి సంఖ్యను కూడా వెల్లడించలేదని అజిత్ పవార్ అసహనం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# మాజీ విలేకరి కరుణాకర్ రెడ్డి దారుణ హత్య

**హైదరాబాద్**

కిడ్నాప్ కు గురైన మాజీ విలేకరి కరుణాకర్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ శివారు కొత్తూరు పరిధిలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మల్లాపూర్ గ్రామానికి చెందిన 29 ఏళ్ల మామిడి కరుణాకర్ ఓ పత్రికలో విలేకరిగా పని చేసేవాడు. అయితే కొద్ది నెలల క్రితమే ఆ ఉద్యోగం మానేశాడు. ప్రస్తుతం కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం రోజు రాత్రి తన ఇంటి పక్కన ఉండే శ్రీధర్ రెడ్డితో కలిసి కారులో చేగూరు నుంచి తిమ్మాపూర్ వైపు వెళ్తుండగా.. మార్గ మధ్యలో తీగాపూర్ వద్ద కాపు కాసిన దుండగులు వారిని అడ్డగించారు. కారు అద్దాలు మొత్తం పగుల గొట్టి శ్రీధర్ రెడ్డిపై దాడి చేశారు. అనంతరం కరుణాకర్ రెడ్డిని మరో కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం తెల్లవారు జామున రెండు గంటల సమయంలో గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ మృతదేహాన్ని వదిలేసి వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. హత్య చేసింది వాళ్లేనా, ఫోన్ స్విచ్ఛాఫ్ ఎందుకొస్తోంది?హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు . మృతదేహాన్ని పరిశీలించగా... అది కిడ్నాప్ కు గురైన కరుణాకర్ రెడ్డి మృతదేహంగా గుర్తించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే కరుణాకర్ రెడ్డి హత్యకు కొత్తూరు మండల స్థాయి ప్రజా ప్రతినిధియే కారణం అని ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే ప్రజా ప్రతినిధిది, కరుణాకర్ రెడ్డిది ఒకే ఊరని.. ప్రజా ప్రతినిధి వద్ద ప్రధాన అనుచరుడిగా పని చేసిన కరుణాకర్ రెడ్డి కొంత కాలంగా ఆయనకు దూరంగా ఉంటున్నట్లు చెప్పారు. విబేధాలు రావడంతోనే వారి మధ్య గొడవలు జరిగాయని.. కేసులు కూడా నమోదయ్యాయని అన్నారు. ఈ క్రమంలోనే సదరు ప్రజా ప్రతినిధి అనుచరులు, తమ్ముళ్లే కరుణాకర్ రెడ్డిని అపహరించి, దారుణంగా త్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కరుణాకర్ రెడ్డి హత్య జరిగినప్పటి నుంచి ప్రజా ప్రతినిధి, ఆయన అనుచరుల ఫోన్లు స్విచ్ఛాఫర్ లో ఉన్నాయని.. వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. "శ్రీధర్ రెడ్డొళ్ల మామను దింపి రావడానికి పోయిన్రు. తిరిగి వస్తుంటే.. విష్ణు వర్ధన్, విక్రమ్, విక్రమ్ బామ్మర్ది. ఇంకో ముస్లిం అబ్బాయి వీరంతా కలిసి మా తమ్ముడు కరుణాకర్ రెడ్డిని తీసుకపోయారు. వివాదాలు ఏం లేవు. వాళ్ల దగ్గర మా తమ్ముడు పని చేసినంత కాలం బాగానే ఉంది. కానీ మానేసి వేరే దగ్గరకు వెళ్లి పని చేసుకుంటుంటే ఓర్వలేక ఇలా చేశారు. ఆయన వీక్ నెస్ లు ఏమన్నా బయట చెప్తడమే కోపంతో కూడా ఇట్ల చేసిండొచ్చు. కానీ గొడవలు లాంటివి మాత్రం ఏంలేవని కరుణాకర్ రెడ్డి సోదరుడు అంటున్నాడు.

# దళిత జనోద్ధారకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**హైదరాబాద్ :**

దళిత జనోద్ధారకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులకు అభివృద్ధి ఫలాలు అందిస్తూ వారి అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ పేర్కొన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ చెంతన 125 అడుగుల ఖాళీ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేయడాన్ని పురస్కరించుకొని జియాగూడ మాజీ కార్పొరేటర్, సంఘసేవకులు, మిత్రా అసోసియేట్స్ చైర్మన్ మిత్రకృష్ణ నేతృత్వంలో వివిధ రంగాల్లో ప్రతిభకనబరుస్తున్న వారికి అంబేద్కర్ విద్యా వికాస్ మెరిట్ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. జియాగూడ రోడ్లోని ఎస్.బి.ఎ గార్డెన్స్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎమ్. ఎస్. ప్రభాకర్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసరెహియుద్దీన్, కార్పొరేటర్ స్వామియాదవ్, మాజీ కార్పొరేటర్లు బంగారి ప్రకాశ్, పరమేశ్వరీసింగ్, మిత్రకృష్ణ కలిసి ఉత్తమ విద్యార్థులు, క్రీడాకారులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులకు, విద్యావేత్తలకు, ఐ. ఎ. ఎస్, ఐపీఎస్ తదితర సివిల్ సర్వీసులకు ఎంపికైన అభ్యర్థులకు అంబేద్కర్ విద్యా వికాస్ మెరిట్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని మహమూద్ అలీ తదితరులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ ప్రసంగిస్తూ దళితులు అన్ని రంగాల్లో రాణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని సూచించారు. దళితులను గొప్ప పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయంతో కూడిన దళిత బంధు పథకాన్ని అమలుపరుస్తున్నారని, భారత రాష్ట్ర సమితి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు పరుస్తామని సీఎం ప్రకటించారని గుర్తుచేశారు. భారాస, ఎం.ఐ.ఎం పార్టీలు పరస్పర స్నేహపూర్వక వాతావరణంలో కలిసి పనిచేయడం వల్లే ఈ నేడు హైదరాబాద్ నగరంలో మతఘర్షణలు రూపుమాసిపోయాయని వివరించారు ఎమ్మెల్సీ ఎమ్. ఎస్. ప్రభాకర్ రాన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దళిత ముఖ్యమంత్రి కూడా చేయలేని విధంగా -నగరంలో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి సీఎం కేసీఆర్ దళితుల ఆత్మగౌరవాన్ని మరింత ఇనుమడింపజేశారని అభివర్ణించారు. అంబేద్కర్ రచించిన లిఖిత పూర్వక రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క దళితుడికి అన్యాయం జరిగినా జటు పార్లమెంటులోనే కాకుండా, దేశంలో ఎక్కడైనా దళితుల పక్షాన, ఓబీసీల పక్షాన గళం వినిపిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఎం. ఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు. దేశంలో రోజురోజుకూ మారిపోతున్న పరిస్థితుల నేపథ్యంలో దళితులకు, ఓబీసీలకు మజ్లిస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. మిత్రకృష్ణ మాట్లాడుతూ సీఎం. కేసీఆర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయాలు, ఆయన భావజాలాన్ని అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సంకల్పంతోనే ప్రతీయేట అన్ని వర్గాలలో సేవలందిస్తున్న వారికి అంబేద్కర్ పేరిట అవార్డులు అందజేస్తున్నట్లు వివరించారు.

# వివేకా హత్యకు కారణం స్టాంపులు, దస్తావేజులే

**కడప**

కడప జిల్లా పులివెందులలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. వైఎస్ వివేకానందరెడ్డి మృతి చెందాడని ముందుగా నాకు తెలియజేసింది వివేకానంద రెడ్డి బామ్మర్ది శివ ప్రకాష్ రెడ్డి. సంఘటన స్థలానికి నేను వెళ్ళగానే అక్కడ రక్తపు మడుగులు చూసి పోలీసులకు మొదటగా ఫోన్ చేశానని తెలిపారు. వివేక పీఏ కృష్ణారెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి కి ఫోన్ చేసి లెటర్ తాము వచ్చినంత వరకు ఎందుకు దాచి పెట్టాల్సి వచ్చిందో నిజం తేల్చాలని అన్నారు. హత్యకు ముఖ్య కారణం స్టాంపులు మరియు దస్తావేజులే. దస్తగిరి ఇచ్చిన స్టేట్ మెంట్ లో హత్య జరిగిన రోజు వైయస్ వివేక కొన్ని దస్తావేజులను తీసుకెళ్లినట్లు తెలిపారని అన్నారు. సిబిఐ అధికారులు వాటిని పక్కన పెట్టి ఈ కేసులో ఎక్కడె కానీ దొంగతనానికి సంబంధించిన సెక్షన్ లేకపోవడం ఆశ్చర్యకరం. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేసి సిబిఐ విచారణ జరుగుతుంది. ఏ4 నిందితుడు దస్తగిరి చెప్పే మాటలు మాత్రమే వింటున్నారు. దస్తగిరి నిందితుడు అయినప్పటికీ యాంటీస్పెక్టరి బెల్ మంజూరు అవుతుంది. దస్తగిరి యాంటిస్పేటరీ బెయిల్ కు మాత్రం సునీత, సిబిఐ అధికారులు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని మిగతా మిగిలిన వ్యక్తులకు యాంట్ రెస్పెక్టరీ బెయిల్ పెట్టుకుంటే మా సోదరి సునీత కౌంటర్ దాఖలు చేస్తుందని అన్నారు .

# మావోయిస్టు పార్టీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో వీడియో విడుదల

**భద్రాద్రి కొత్తగూడెం**

నిషేధిత మావోయిస్టు పార్టీ పలు డిమాండ్లతో ఒక వీడియో విడుదల చేసారు. 42 ఏళ్ల ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తిని సమరోత్సవాహంతో జరపాలి. ఆదివాసీ స్వయంప్రతిపత్రికై మిలిటెంట్ ఉద్యమాలను నిర్మించాలి. ఇంద్రవెల్లి అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి. ఆదివాసీ ప్రాంతాల్లో స్వయంపాలనకై 1/70 చట్టం, 1996 పీసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, ఐదవ,ఆరవ షెడ్యూల్, జీవో నెంబర్ 3 అమలుకై పోరాటాలు చేయాలి. అడవుల నుండి ఆదివాసీల గెంటివేతకు వ్యతిరేకంగా పోరాడాలి. ఆదివాసిగూడెం ల లో ఎత్తివేసిన పాఠశాలను పునరుద్ధరించాలి,వాటిలో ఆదివాసీలనే ఉపాధ్యాయులుగా నియమించాలి. ఆదివాసీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచాలి. కవ్వాల టైగర్ జోన్ అభయారణ్యాలను ఎత్తివేయాలి. అదిలాబాదులో గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలి. ప్రత్యేక డిఎస్సి తో ఆదివాసీలకే ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వాలి. ఆదివాసి బంధును వెంటనే ఏర్పాటు చేయాలి. అభయారణ్యాలను నాశనం చేసే గనుల ఏర్పాటును వ్యతిరేకించాలి. పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో గిరిజనులకు ఇంట్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఇలా పలు డిమాండ్లతో కూడిన వీడియోను మీడియాకి విడుదల చేసారు.

# సుతిలి కొనుగోలు కుంభకోణం పై విచారణ జరిపించాలి

**మంథని**



మంథని సింగిల్ విండో తో సహా ఇతర ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత మూడు ఏండ్లుగా సుతిలి కొనుగోలు పేరిట జరుగుతున్న కోట్లాది రూపాయల కుంభకోణం పై విచారణ జరిపించాలని, ప్రస్తుత సీజన్ నుండి జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలోని సివిల్ సప్లై శాఖ చేస్తున్న గన్నీ సంచుల తరహాలోనే సుతిలి కూడా పంపిణీ చేయాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ కు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ వినతిపత్రాన్ని అందజేశారు.వివరాల్లోకి వెళితే... పెద్దపల్లి జిల్లాలో సివిల్ సప్లై,సహకార శాఖ మరియు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కాగా ఇట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ సంచులను ప్రభుత్వం ఆధ్వర్యంలోని సివిల్ సప్లై శాఖ సరఫరా చేస్తుండగా వాటిని కుట్టడానికి అవసరమైన సుతిలి దారాలు మాత్రం ఆయా కొనుగోలు కేంద్రాల వారే కొనుగోలు చేస్తున్నారు.అయితే ప్రతి ఖరీఫ్ మరియు రబీ సీజన్లో సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొన్ని సింగిల్ విండో సొసైటీల్లో గత కొన్ని సంవత్సరాలుగా కేవలం సుతిలి దారాల ఖర్చు లక్షల్లో రాస్తూ ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు.మంథని లాంటి సింగిల్ విండో సొసైటీలో ఏకంగా ప్రతి సీజన్లో 15 నుండి 20 లక్షల ఖర్చు కేవలం సుతిలి దారాల పేరిట రాస్తున్నారంటే ప్రభుత్వ నిధులు ఏవిధంగా పక్కదారి పడుతున్నాయో అర్థం అవుతుంది. జిల్లాలో గత మూడు ఏండ్లుగా సుతిలి కొనుగోలు పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం జరిగినట్టుగా పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.కావున పెద్దపల్లి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన సుతిలి కొనుగోలు కుంభకోణం పై విచారణ జరిపించాలని,ఈ సీజన్లో గన్నీ సంచుల తరహాలోనే సుతిలి కూడా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సరఫరా జరిగేట్టు చర్యలు తీసుకోవాలని, ఎవరూ కూడా బయట మార్కెట్లో సుతిలి కొనుగోలు చేయకుండా తగు ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం లో సతీష్ కలెక్టర్ ను కోరారు.

# సునీత, చంద్రబాబు, సిబిఐ దర్యాప్తు అధికారి కుమ్మక్కయ్యారు

**హైదరాబాద్**

వైఎస్ వివేకా హత్యకేసుకు సంబంధించి తనకు 160 సీఆర్పీసీ కింద నోటీస్ ఇచ్చారు. కానీ 161 సీఆర్పీసీ కింద సీబీఐ అధికారులు నా స్టేట్మెంట్ రికార్డ్ చేశారన్నారని ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టుకు విన్నవించారు. సోమవారం అయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ లో పలు అంశాలు పేర్కోన్నారు.

వివేక కూతురు సునీత, స్థానిక ఎమ్మెల్సీ ద్వారా టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు, సీబీఐ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కుమ్మక్కు అయ్యారని అవినాష్ రెడ్డి ఆరోపించారు. ఈ కేసులో తనను కుట్ర పన్ని ఇరికిస్తున్నారన్నారు.తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టుని కోరారు. కేవలం గూగుల్ టేకౌట్ ఆధారంగానే తనను నిందితుడిగా చేర్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కేసులో మరో నిందితుడు దస్తగిరిని ఢిల్లీకి పిలిచి చాలా రోజుల పాటు సీబీఐ తన వద్ద ఉంచుకుందని అన్నారు. అక్కడే అతడిని అప్రూవర్గా మార్చారని పేర్కొన్నారు. ఈ కేసులో తనపై ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు విన్నవించుకున్నారు. దస్తగిరి స్టేట్మెంట్ ఒక్కటే ప్రామాణికంగా సీబీఐ తీసుకుందన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు నేను నిందితుడిగా లేను. 2021లో సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్లో నన్ను అనుమానితుడిగా మాత్రమే చేర్చారు. నాపై నేరం రుజువు చేయడానికి సీబీఐ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. వివేకా రెండో భార్య కొడుకుకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో సీటు ఇప్పిస్తానని వివేకా హామీ ఇచ్చారు. వివేకా తన రెండో భార్యతో ఆర్థిక వ్యవహారాల్లో పాలు పంచుకుంటూ ఉండటంతో సునీత కక్ష్య గట్టింది. వివేకా రెండో భార్యకు మధ్య ఆర్థిక లావాదేవీలు ఉండడంతో సునీత ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో వివేకా చెక్ పవర్ను సునీత తొలగించారు. డబ్బు కోసం బెంగుళూరులో వివేకా ల్యాండ్ సెటిల్మెంట్స్ చేశారు. నిందితులతో కలిసి డైమండ్స్ వ్యాపారం చేశారు. ఇద్దరు నిందితుల కుటుంబ సభ్యులతో వివేకాకు అక్రమ సంబంధం ఉందని అవినాష్ రెడ్డి తన పిటిషన్ లో పేర్కొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## చిన్నారి సాత్విక బోను క్యాన్సర్ అపరేషనుకు 10వేల ఆర్థిక సాయం

**వేములవాడ**



ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన కర్ల తిరుపతి కూతురు సాత్విక బోన్ క్యాన్సర్ రావడంతో ఆపాప ఆపరేషన్ నిమిత్తం ఎనిమిది లక్షలు వరకు ఖర్చు అవుతుందని, రెండు వారాలలోఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలుపడంతో ఇప్పటికి దాదాపు ఐదులక్షల వరకు వైద్యానికి ఖర్చు అయ్యిందని, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం కావడంతో ఇంకనూ ఆపరేషన్ గురించి 8లక్షలు అవసరమని హృదయ వేదనతో దిక్కుతోచని పరిస్థితులో సహాయం కోసం ఎదురుచూస్తూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారిని సంప్రదించండి అని శ్రేయోభిలాషులు సలహా ఇవ్వడంతో వారు వచ్చి కలువడం జరిగింది.ట్రస్టు వారు దాతల నుండి విరాళాలు సేకరించి సోమవారం రోజున అమ్మాయి తండ్రి కర్ల తిరుపతికి 10వేల ఆర్థికసాయం అంద జేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అమ్మాయి తండ్రి తిరుపతి మాట్లాడుతూ,దాతలకు ఋణపడి ఉంటానని, మా అమ్మాయి ఆపరేషన్ గురించి 10వేలు ఆర్థిక సాయం అందించినందుకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ఆపత్తులో వున్నారు అని గ్రూపులలో పోస్టు చేయగానే స్పందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,సేవ చేసుకునే భాగ్యం మాకు కల్పించిన వేములవాడ రాజన్నను వేడుకుంటూ అందరూ ఆరోగ్యంగా ఉండాలి అందులో మనమూ ఉండాలి అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు విరాళాలు అందించేవారు ట్రస్టు ఫోన్ పే నం. 8985588060 నంబరుకు గానీ, గూగుల్ పే 9246939388 నంబరుకు కానీ అందించగలరని కోరారు.కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్,పాత సంతోష్,పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు పాల్గొన్నారు.

## చికిత్స కోసం వెళుతూ... అనంత లోకాలకు

**బద్వేలు**

అనారోగ్యానికి గురైన ఒక మహిళకు చికిత్స చేయించేందుకు వెళుతూ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు మరొకరు ఆదివారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు వీరంతా కడప జిల్లా బద్వేలు వాసులు వీరిలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయితీ కొత్తపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ నలుగురు మృతి చెందారు వీరిలో లక్ష్మమ్మ నరసయ్య చిన్నక్క ఒకే కుటుంబానికి చెందినవారు ఇంకొకరు రాజా మోహన్ రెడ్డి వీరికి బాగా కావాల్సినవాడు వివరాలు ఇలా ఉన్నాయి బద్వేలు పట్టణం మార్తోమా నగర్ లో నివాసం ఉంటున్న పెనుమాల లక్ష్మమ్మ 62నెలరోజుల క్రితం పక్షపాతం వచ్చి కాలు చేయి పడిపోవడంతో చికిత్స కోసం చిత్తూరు జిల్లా విరూపాక్షపురానికి వెళ్లి పసురు తాగించుకొని వచ్చారు తిరిగి 15 రోజుల తర్వాత చికిత్సకు రావాలని చెప్పడంతో శనివారం రాత్రి 9 గంటలకు లచ్చుమ్మ ఆమె కుమారుడు నరసయ్య 46 గోపవరం మండలం చెన్నవరంలో ఉండే ఆమె చెల్లెలు చిన్నక్క 59 నరసయ్య కుమారుడు హర్షవర్ధన్ వారి సన్నితుడైనబద్వేలు పట్టణం రాజమోహన్ రెడ్డి 31 కలిసి కారులో విరూపాక్షపురానికి బయల్దేరారు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొత్తపల్లి క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొనడంతో లక్యమ్మ నరసయ్య రాజమోహన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు తీవ్ర గాయాల పాలైన హర్షవర్ధన్ చిన్నక్కలను కడప రిమ్స్ తరలించారు అక్కడ చికిత్స పొందుతూ చిన్నక్క మృతి చెందింది హర్షవర్ధన్ ప్రస్తుతం కడపలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు కాగా మృతి చెందిన లక్ష్మమ్మ పాలు పోసుకుంటూ జీవనం సాధించేది ఆమెకు భర్త పెంచలయ్య ఉన్నాడు నరసయ్య పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు ఈయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు చిన్నక్క వ్యవసాయ కూలీగా పనిచేస్తుండగా ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు గోపవరం మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన రాజా మోహన్ రెడ్డి సాయంగా వెళ్లి మృత్యువాత పడ్డాడు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో బద్వేలు గోపవరం మండలాల్లో విషాదఛాయలు అలముకున్నాయి ప్రమాద స్థలాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పరిశీలించారు

## బద్వేల్ లో వైకాపా నిరసన జ్వాల

**బద్వేలు**

కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి తండ్రి వైయస్ భాస్కర్ రెడ్డి అరెస్ట్ కు నిరసనగా సి బి ఐ కివ్యతిరేకంగా బద్వేల్ లో వైకాపా నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు వైకాపా ఎమ్మెల్సీ బీసీ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది నల్ల బ్యాడ్జీలు ధరించి నాయకులు కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేశారు సి బి ఐఏకపక్షంగా వ్యవహరిస్తూ అక్రమ అరెస్టులు చేస్తుందని వారారోపించారు శాంతియుతంగా జరిగిన ఈ నిరసన ప్రదర్శన లో వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఆడ చైర్మన్ సింగసాని గురు మోహన్ సివిల్ సపరేట్ డైరెక్టర్ సుందర రామిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లు సాయి కృష్ణ గోపాల స్వామి వైకాపా నాయకులు గానుపెంట శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహారాష్ట్రలో బీఆర్ ఎస్ మూడో మీటింగ్

**ముంబై :**

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో ఈ నెల 24వ తేదీన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఆ రాష్ట్రంలో పార్టీ విస్తరించాలని చూస్తున్న భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే రెండు సభలను నిర్వహించారు. మూడో సభ కూడా నిర్వహించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ లక్ష్యంగా క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దిశగా బీఆర్ఎస్ ప్రణాళికలు వేస్తోంది. ఔరంగాబాద్ లో నిర్వహించతలపెట్టిన మూడో బహిరంగ సభలో వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్ లో చేరనున్నారు. బీజేపీ, శివసేనతో పాటు ఎన్సీపీ, శివ సంగ్రామ్ పార్టీ, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ జాబితాలో ఉన్నారు. షెట్కారీ సంఘటన్ నేత శరద్ ప్రవీణ్ జోషి, మాజీ ఎమ్మెల్యేలు శంకరన్న డోంగె, సంగీత థోంబర్ తో పాటు వివిధ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకులు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం దిశగా బీఆర్ఎస్ పార్టీ ప్రణాళికలు వేస్తోంది. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న మహారాష్ట్ర జిల్లాలతో పాటు తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. లాతూర్, నాందేడ్, యవత్మాల్, చంద్రాపూర్, షోలాపూర్, ఔరంగాబాద్, ఉస్మానాబాద్, బీడ్, నాసిక్ జిల్లాలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. బీఆర్ఎస్ లోకి చేరికలు కూడా ఈ ప్రాంతాల నుండే ఎక్కువగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదటి సభ నాందేడ్ లో ఫిబ్రవరి 5వ తేదీన జరి గింది. కాంధార్-లోహాలో రెండో సభ మార్చి 6వ తేదీన నిర్వహించారు. ఇప్పుడు మూడో సభను ఔరంగాబాద్ లో నిర్వహించడానికి ప్రణాళికలు వేస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు త్వరలోనే ప్రారంభం అవుతాయని బీఆర్ ఎస్ నేతలు చెబుతు న్నారు. ఔరంగాబాద్ సభకు సంబంధించి మహారాష్ట్రలోని కన్నడ్ లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్, ఐడీసీ ఛైర్మన్ వేణుగోపాలచారి, మహారాష్ట్ర బీఆర్ఎస్ కిసాన్ సమితి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శంకరన్న డోంగే, హర్షవర్ధన్ జాదవ్, సీనియర్ నాయకులు అభయ్ కైలాస్ రావు పాటిల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మూడో బహిరంగ సభను ఔరంగాబాద్ లో నిర్వహించిన తర్వాత నాలుగో సభను షోలాపూర్ లో నిర్వహించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. పూర్వపు హైదరాబాద్ స్టేట్ లో షోలాపూర్ భాగమన్న సంగతి తెలిసిందే. ఇక్కడ తెలుగు ప్రజలు కూడా ఎక్కువగానే నివసిస్తుంటారు. వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూనే క్షేత్రస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని పునాదుల నుండి బలపర్చాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాన్షు తివారీతో పాటు బీఆర్ఎస్ రైతు విభాగం మహారాష్ట్ర అధ్యక్షుడు మాణిక్ కదమ్ తదితరులు చేరికలు, పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ కండిషన్స్ అప్లై

**హైదరాబాద్:**

హైదరాబాద్ అంటే చార్మినార్, ధమ్ బిర్యానీ ఎలా గుర్తుకు వస్తుందో.. విపరీతమైన ట్రాఫిక్ కూడా అంతే గుర్తుకు వస్తుంది. 10 కిలోమీటర్ల దూరం వెళ్లడానికి గంటలకొద్దీ సమయం పడుతుంది. ఏవైనా రోడ్ల మరమ్మతులు జరిగిన సమయంలో, వర్షాలు పడ్డ వేళ హైదరాబాద్ రోడ్లపై ప్రయాణం నకరప్రాయంగా ఉంటుంది. గంటల పాటు వేచి చూసినా కొంత దూరంగా కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. ముఖ్యమైన కూడళ్లలో కూడా ట్రాఫిక్ తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. వీటితో పాటు రాజకీయల ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు జరిగిన సమయంలో గంటల కొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ముందుకు, వెనక్కు వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో సగటు వేగం మరీ దారుణంగా ఉంటుందని నివేదికలు పేర్కొంటున్నాయి. చుక్కలు చూపించే హైదరాబాద్ ట్రాఫిక్ లో ఏదైనా భారీ వాహనం వెళ్లిందంటే దాని వెనక ఉన్న వారి పరిస్థితి వర్ణనాతీతం. అవేమో నత్తనడకన సాగుతుంటాయి. దారి ఇవ్వకుండా రోడ్డు మధ్యలో నుండి వెళ్తుంటాయి. ఈ ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి తాజాగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాహనాల రద్దీని తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు సిటీలోకి పలు వాహనాలను ప్రవేశాన్ని రద్దు చేస్తూ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.నెమ్మదిగా కదిలే వాహనాలు ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నాయని, ఈ వాహనాలతో సాధారణ ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని ఫిర్యాదులు ఎక్కువగా వస్తుండటంతో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆ వాహనాలపై నిషేధం విధించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భారీ వాహనాలు, వ్యాన్ లు, నేషనల్ పర్మిట్ లారీలు, లోకల్ లారీలు, ప్రైవేట్ బస్సులపై సీపీ ఆంక్షలు విధించారు.నిర్మాణ సామగ్రి, ఇతర అవసరాలకు ఉపయోగించే వాహనాలకు ఒక సమయం కేటాయించారు. భారీ వాహనాలు, లారీలు, వ్యాన్ లు ఉదయం 7 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు సిటీలోకి రావడానికి వీల్లేదు. సిటీలోకి రావాలంటే రాత్రి 12 గంటల తర్వాతే సిటీలోకి రావాలి. భారీ వాహనాలు, అధిక బరువుతో వెళ్లే వాహనాలు సిటీలో ప్రవేశించకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఆదేశించారు సీపీ సీవీ ఆనంద్. సామగ్రిని మోసుకెళ్లే లోకల్ వాహనాలకు రాత్రి 11 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ బస్సులు ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సిటీలోకి రావడానికి వీల్లేదు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సీవీ ఆనంద్. హైదరాబాద్ లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, కనెక్టింగ్ రోడ్లు నిర్మిస్తోంది. ట్రాఫిక్ సిగ్నల్ ఫ్రీ గా హైదరాబాద్ ను మార్చాలని ప్రభుత్వం ఎస్ఆర్డీపీ కింద రోడ్లు నిర్మిస్తోంది. చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నళ్లు తీసేసి యూటర్న్ లు పెట్టింది. అయితే ఇవి కొన్ని చోట్ల మంచి ఫలితాన్ని ఇస్తుండగా, కొన్ని చోట్ల వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ యూటర్న్ ల వద్ద భారీ వాహనాలు టర్న్ తీసుకోవడానికి చాలా సమయం పడుతోంది. ఈ సమయంలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. తాజాగా సీపీ తీసుకున్న నిర్ణయంతో ఈ ఇబ్బంది కొంత వరకు తగ్గే అవకాశం ఉందని వాహనదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పొంగులేటి... జూపల్లి ఎటు..?

**హైదరాబాద్:**

నిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ సస్పెన్స్ థ్రిల్లర్స్ ఉంటాయి. అందుకు తెలంగాణలో ఉత్కంఠ భరితంగా నడుస్తున్న 'పొంగులేటి..జూపల్లి' పొలిటికల్ డ్రామాను ఉదాహరణగా చెప్పవచ్చు అంటున్నారు. పొంగులేటి ఏ పార్టీలో చేరతారు? జూపల్లి దారెటు? అనే చర్చ కూడా సస్పెన్స్ థ్రిల్లర్ ను మరిపిస్తోంది. అయితే ఇంతరకూ ఈ ఇద్దరు నాయకులూ కూడా తమ మనసులోని మాటను బయట పెట్టలేదు. కానీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ను గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్న పొంగులేటి, జూపల్లి తాజా సమాచారం మేరకు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా, రాష్ట్రంలో ప్రస్తుతమున్న పరిస్థితిలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ వచ్చే అవకాశం లేదనీ, అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమనీ, అది తమకు ఇష్టం లేదని ఆ ఇద్దరు నేతలు తమ ముఖ్య అనుచరుల వద్ద చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. అలాగే మరి కొందరు ముఖ్యనాయకులు, బీఆర్ఎస్ తో ప్రీ పోల్ కాకున్నా పోస్ట్ పోల్ అలయన్స్ తప్పదని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. అలాగే జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేసేందుకు సాగుతున్న ప్రయత్నాలలో కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఏదో ఒక స్థాయిలో పొత్తు తప్పదనే అభిప్రాయం కాంగ్రెస్ నేతల నుంచే వినిపిస్తోంది. అలాగే బీఆర్ఎస్ నాయకత్వం కూడా ఒక్క పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అయన వర్గానికి చెందిన కొద్ది మంది నాయకులు మినహా మిగిలిన కాంగ్రెస్ సీనియర్లతో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ అవసరమని లేదంటే కాంగ్రెస్ టికెట్ మీద గెలిచిన 20 ? 30 మంది ఎమ్మెల్యేలు ముందులానే కారెక్కి చెక్కేస్తారని అన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పవర్ లోకి వచ్చినా రాకున్నా కేసీఆర్ కుటుంబ పాలనను, బీఆర్ఎస్ అరాచక పాలనను ఒక్క బీజేపీ మాత్రమే ఎదుర్కొనగలదని పొంగులేటి, జూపల్లి భావిస్తునట్లు తెలుస్తోంది. మరో వంక బీజేపీ నాయకులు ఈ మేరకు ఆ ఇద్దరు నాయకులకు హామీ ఇచ్చినట్లు చెపుతున్నారు. అంతే కాదు బీజేపీకి పూర్తి మెజారిటీ రాకున్నా, కర్ణాటక, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలో అధికారం దక్కించుకున్న పద్ధతిలో. తెలంగాణలో కూడా బీఆర్ఎస్ ను గద్దె దించి అధికారం దక్కించుకునేందుకు మోదీ షా జోడీ వెనకాదరనే నమ్మకం కుదిరిందని అందుకే పొంగులేటి, జూపల్లి బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. అదే విధంగా వారి సొంత వ్యాపార, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా కూడా వారికీ బీజేపీనే ఫస్ట్ అండ్ బెస్ట్ ఛాయస్ అవుతుందని అంటున్నారు. అయితే తమ క్యాడర్ ను ఒప్పించడమే కొంచే కష్టంగా ఉందని ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వామపక్ష భావజాల ప్రభావం ఎక్కువగా ఉండడంతో బీజేపీలో చేరితే క్యాడర్ ఎదురుతిరిగే ప్రమాదం ఉందని పొంగులేటి ముందు వెనుకలాడుతున్నట్లు తెలుస్తోంది.అయితే లా అనేక వ్యూహాగానాలు వినిపిస్తున్నా, పొంగులేటి ఎటు పోతున్నారు? జూపల్లి దారెటు? అనే ప్రశ్నలకు ఎవరూ స్పష్టమైన సమాధానం ఇవ్వలేక పోతున్నారు. అయితే పొంగులేటి ఒక విషయం వరకూ క్లారిటీ ఇచ్చారు. ఆయన పుట్టింటికి వెళ్ళడం లేదు. వైఎస్సార్టీపీలో చేరడం లేదు. తాను వైఎస్సార్టీపీలో చేరడం లేదని పొంగులేటి తేల్చి చెప్పారు. అంతే కాదు షర్మిల పార్టీలో మొహమాటానికి చేరి తన గొంతు తాను కోసుకోలేనని వ్యాఖ్యానించారు. పార్టీలో చేరడం లేదని షర్మిలకు కోపం ఉండొచ్చని.. కానీ తాను ఏ లక్ష్యంతో బీఆర్ఎస్ నుండి బయటకు వచ్చానో అలాంటి లక్ష్యం ఉన్న పార్టీలో చేరతానని తెలిపారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ గూటికి వెళ్తారా లేక కమలం పార్టీలో చేరి పంతాన్ని నెగ్గించుకుంటారా అనేది ప్రస్తుతానికి సస్పెన్సే.అలాగే, జూపల్లి నోటి నుంచి నిర్ణయం వచ్చే వరకు జూపల్లి దారెటు అనేది కూడా సస్పెన్సే అంటున్నారు .

## చంచల్ గూడ జైలుకు ఈడీ అధికారులు

**హైదరాబాద్**

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనలో ప్రధాన నిందితులను ఈరోజు ఈడీ అధికారులు చంచల్ గూడ జైల్లోనే విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో రిమాండ్ లో ఉన్న ప్రధాన నిందితులు ప్రవీణ్, రాజశేఖర్ ను విచారణ చేసేందుకు సోమవారం ఉదయం ఈడీ అధికారులు జైలుకు చేరుకున్నారు. నాంపల్లి కోర్టు అనుమతితో ఈడీ అధికారులు ప్రధాన నిందితులను విచారణ చేస్తున్నారు. నలుగురు సభ్యులు ఈడీ అధికారుల బృందం చంచల్ గూడ జైలుకు వెళ్లింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ విచారణ కొనసాగనుంది.నిందితుల తరఫు న్యాయవాది సమక్షంలో విచారించాలని ఈడీకీ ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే జైలుకు ల్యాప్ టాప్, పెన్ డ్రైవ్, మొబైల్స్ ను కోర్టు అనుమతించింది. ఈడీ అధికారులకు వసతులు ఏర్పాటు చేయాలని జైలు సూపరింటెండెంట్ కు కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మనీ లాండరింగ్ కోణంలో ఇద్దరు నిందితులను ఈడీ అధికారులు విచారించనున్నారు. ఈరోజు, రేపు చంచల్ గూడ జైల్లోనే ఈ కేసులో ప్రధాన నిందితులు వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేయనున్నారు.టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో ఇప్పటికే చాలా కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డికి కాన్ఫిడెన్షియల్ విభాగం సూపరింటెండెంట్ శంకర లక్ష్మి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఎలా తెలిసింది? అనేది చిక్కుముడిగా మారింది. మార్చి 11న టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం బహిర్గతమైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇంతవరకు 18 మంది నిందితులను గుర్తించి.. 17 మందిని ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీలో 100కు పైగా మార్కులు సాధించిన రాజశేఖర్ రెడ్డి బావ ప్రశాంత్ న్యూజిలాండ్‌లో ఉన్నట్లు సిట్ పోలీసులు గుర్తించారు. అతనికి వాట్సప్ ద్వారా నోటీసులు జారీచేశారు. దీనిపై స్పందించిన అతను గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నపత్రం తనకు అందలేదంటూ సిట్ అధికారులకు వాట్సప్ ద్వారా సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ప్రశ్నపత్రాల కోసం కాన్ఫిడెన్షియల్ విభాగం సూపరింటెండెంట్ డైరీలో రాసిన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను ఉపయోగించినట్లు నిందితులు పోలీసుల దర్యాప్తు, సిట్ కస్టడీలోనూ ఒకేవిధంగా సమాధానమిచ్చారు. శంకరలక్ష్మి డైరీని స్వాధీనం చేసుకొని పరిశీలించిన సిట్ అధికారులు దానిలో ఎక్కడా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ రాసినట్లు ఆధారాల్లేవని నిర్ధారణకు వచ్చారు. సిట్ పోలీసులు, ఈడీ అధికారుల విచారణలోనూ శంకరలక్ష్మి ఇదే విషయాన్ని చెప్పారని సమాచారం. ముగ్గులు ఒకే విధమైన సమాధానం ఇవ్వడం, డైరీలో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వివరాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసులో పెద్ద తలకాయల ప్రమేయం ఉండే అవకాశమూ లేకపోలేదు. మరోవైపు ప్రశ్నపత్రాల కొనుగోలు వ్యవహారంలో మరికొందరు ఉన్నట్లు గుర్తించి అనుమానితుల జాబితాను సిట్ రూపొందించినట్లు తెలుస్తోంది. వారిలో ఇద్దరు గ్రూప్-1, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పరీక్ష రాసినట్లు నిర్ధారణకు వచ్చారు. ఆ ఇద్దరికీ ప్రశ్నపత్రాల లీకేజీతో సంబంధాలున్నాయా? లేదా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జగిత్యాల**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరందు సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 23 ఫిర్యాదులు, వినతులు వచ్చాయిని అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఆంధ్రా బ్యాంక్ చౌరస్తాలో సూట్కేసు కలకలం

**హైదరాబాద్**

హైదరాబాద్లోని కోఠి ఆంధ్రా బ్యాంక్ చౌరస్తాలో ఓ సూట్కేసు కలకలం రేపింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చౌరస్తాలో సూట్కేస్ ఉంచి వెళ్లిపోయారు. అత్యంత రద్దీ ఉండే ప్రాంతం, దుకాణాలతో నిత్యం జనాలు కిటకిటలాడే ప్రదేశం కావడంతో ఒక్కసారిగా అందరు ఉలిక్కిపడ్డారు. సూట్కేస్ వాలకం అనుమానంగా ఉండడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. సూట్కేస్ లో ఏదైనా పేలుడు పదార్థాలు ఉండొచ్చన అనుమానంతో బాంబ్ స్క్వాడ్తో తనిఖీలు చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారణ చేసుకున్న తర్వాత సూట్కేస్ ను తెరిచారు. అయితే ఆ సూట్కేస్ లో బట్టలు, పెర్ఫ్యూమ్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో జనాలు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే సూట్కేస్ లో ఉన్న వస్తువుల ఆధారంగా అది ఓ మహిళకు చెందినదిగా పోలీసులు గుర్తించారు.

# భయపెడుతున్న కల్తీ రాయుళ్లు

**హైదరాబాద్ :**

గాలి, నీరు, తినే ఆహారం అన్నీ కల్తీ. మారుతున్న జీవన విధానంలో ఫాస్ట్ ఫుడ్ కు అలవాటుపడిన ప్రజలను కల్తీ సమస్య వేధిస్తుంది. పాలు, ఆయిల్, తినే చాకెట్లు ఇలా కల్తీకి కాదేది అనర్హం అన్నట్లు తయారైంది. పాలు కల్తీ చేస్తూ ప్రాణాలు తీస్తున్న కేటుగాళ్లు.. ఇప్పుడు పిల్లలు ఎక్కువగా ఇష్టపడే ఐస్ క్రీమ్ లను వదలడంలేదు. హైదరాబాద్ నగర పరిధిలో అధికారులు చేస్తున్న తనిఖీల్లో ఇప్పటి వరకూ 20 లక్షలకు పైగా విలువైన కల్తీ ఐస్ క్రీమ్ ఉత్పత్తులను గుర్తించారు. నకిలీ రంగలు, సింథటిక్ కెమికల్స్, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీమ్ తయారుచేస్తున్నారు. పైగా బ్రాండెడ్ స్టిక్కర్లు అతికిస్తూ మార్కెట్లో అమ్మేస్తున్నారు. ఆయిల్, పాలు, చాక్లెట్స్ ఇప్పుడు ఐస్ క్రీమ్స్ ... కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. ఒకరిద్దరి వద్దే లక్షల్లో నకిలీ ఉత్పత్తులు దొరుకుతుంటే... ఈ కల్తీ ముఠా ఏ స్థాయిలో ఉందో అర్థం చేస్తుకోవచ్చు. కల్తీ ఇంతలా పెరుగుతుంటే అసలు ఏది అసలైందో ఏది నకిలీదో తెలియని పరిస్థితి వచ్చిందని ప్రజలు అంటున్నారు. కల్తీలీలలు చూసి భయపడుతున్నారు. ఎండకాలం రాగానే ఐస్ క్రీమ్ లో డిమాండ్ పెరుగుతుంది. వీధుల్లో సైకిళ్లపై ఐస్ క్రీమ్స్ అమ్ముతుంటారు. వీటిని కొనుగోలు చేసేందుకు పిల్లలు ఆసక్తి చూపుతారు. అయితే ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న కొందరు కల్తీ ఐస్ క్రీమ్ లను తయారుచేస్తున్నారు. కెమికల్స్, కృత్రిమ రంగులతో ఐస్ క్రీమ్స్ తయారుచేస్తున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ దూలపల్లిలో డైరీ కూల్ ఐస్ క్రీమ్స్ పేరుతో కల్తీ ఐస్ క్రీమ్ ఉత్పత్తులు తయారీ చేస్తున్నారు. ఈ గోదాంపై మేడ్చల్ జోన్ ఎస్వోటీ పోలీసుల దాడులు చేశారు. ఈ దాడిలో గొల్ల అంకయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. 8 లక్షల 20 వేల విలువైన కల్తీ ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ పరిధిలో భారీగా కల్తీ ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాలు సిద్ధమయ్యాయి. నిన్న చందనగర్ లో 10 లక్షలు విలువ చేసే కల్తీ ఐస్ క్రీములను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి, పేట్ బషీర్ బాద్ పీఎస్ పరిధిలో కల్తీ ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాలను ఎస్వోటీ అధికారులు గుర్తించారు. ఐస్ క్రీమ్‌ల తయారీలో కల్తీ రంగులు ఉపయోగిస్తున్నారు. కల్తీ ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాలపై ఎస్వోటి పోలీసులు దాడులు చేస్తున్నారు. టకల్తీ ఐస్ క్రీమ్‌లకు బ్రాండెడ్ స్టిక్కర్లు అతికించి మార్కెట్ లో అమ్ముతున్నారు. చందానగర్ కూకట్‌పల్లి, పేట్ బషీరాబాద్, దూలపల్లి ప్రాంతాల్లో కల్తీ ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు చేశారు. ఎక్స్పైరీ డేట్ అయిపోయిన పదార్థాలు, కల్తీ రంగులతో ఐస్ క్రీమ్ లను తయారుచేస్తున్నారు. సైబరాబాద్ లో రెండు రోజుల వ్యవధిలో 28 లక్షల విలువచేసే కల్తీ ఐస్ క్రీములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దూలపల్లిలో డైరీ కూల్ పేరుతో కల్తీ ఐస్ క్రీమ్స్ తయారు చేస్తున్న గో డౌన్స్‌పై మేడ్చల్ ఎస్ఓటీ పోలీసుల దాడి చేశారు. కెమికల్స్, సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతూ ఉత్పత్తులు తయారు చేస్తున్న అంకయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కల్తీరాయుళ్లు రెచ్చిపోతున్నారు. చిన్నపిల్లలు తినే చాకెట్లు, లాలీపాప్ లను కల్తీ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా మార్కెట్‌లో కల్తీ ఉత్పత్తులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నెయ్యిలో పామాయిల్, నిల్వ ఉంచిన మాంసం, పండ్లకు రసాయనపూతలు, పాల కల్తీ, ఐస్ క్రీమ్ లు కల్తీ ఇలా కల్తీరాయుళ్ల రూపాలు ఎన్నో. చిన్న పిల్లలు తినే చాక్లెట్లను కూడా వదలకుండా కల్తీకి చేస్తున్నారు. రాజేంద్రనగర్ అత్తాపూర్‌లో ఓ చాక్లెట్ పరిశ్రమపై ఎస్వోటీ పోలీసులు దాడులు చేయగా... చిన్న పిల్లలు తినే చాక్లెట్లను కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు. పిల్లలు తినే చాక్లెట్లు, లాలీపప్లను ప్రమాదకరమైన రసాయనాలు ఉపయోగించి తయారుచేస్తున్నారు. వాటికి బ్రాండెడ్ స్టిక్కర్ల అంటించి మార్కెట్లలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్‌లో ఇస్రార్ అహ్మద్ అనే వ్యక్తి డైమండ్ స్వీట్స్ పేరుతో ఓ కంపెనీ నడుపుతున్నాడు. అందులో ఎలాంటి అనుమతులు లేకుండా రెండేళ్లుగా చాక్లెట్లు, లాలీపాప్స్ ను తయారు చేస్తున్నారు. నిషేధిత రసాయనాలతో నకిలీ చాక్లెట్లు, లాలీపాప్స్ తయారుచేస్తున్నట్లు ఎస్వోటీ పోలీసులు గుర్తించారు. సిట్రిక్ యాసిడ్ పౌడర్, షుగర్, కెమికల్స్ తో చాక్లెట్లు, లాలీపాప్స్, పిప్పరమెంట్స్ తయారు చేసి వాటిని అందంగా ప్యాక్ చేసి బేగంబజార్‌లోని హోల్‌సేల్ వ్యాపారులకు అందిస్తున్నారు.


# మారుతున్న రాజకీయ చిత్రం....

**హైదరాబాద్:**

తెలంగాణ రాజకీయాలలో ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీదే టాప్ పొజిషన్. ఫస్ట్ ప్లేస్. అందులో అనుమానం లేదు. అయితే, ముందున్న తిరుగులేని ఆధిక్యత అయితే ఇప్పుడు లేదు. అది కూడా అంతే నిజం. మూడు ప్రధాన పార్టీలలో బీఆర్ఎస్ కు కొంత ఎడ్జి మాత్రమే ఉందని పరిశీలకులు అంటున్నారు. అంతే కాదు ఇదే పరిస్థితి, అసెంబ్లీ ఎన్నికల వరకు కొనసాగుతుందా, అంటే, అవునని చెప్పడం సాహసమే అవుతుందని పరిశీలకులు అంటున్నారు. రానున్న ఐదారు నెలల కాలంలో రాష్ట్రంలో దేశంలో చోటుచేసుకునే పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై ఎంతో కొంత ప్రభావం తప్పక చూపుతాయనీ, ఆ ప్రభావంతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయినా ఆశ్చర్య పోనవసరం లేదనీ, మారుతున్న పరిణామాలను పరిశీలిస్తున్న రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.అందుకే, ఈ ఐదారు నెలల కాలమే కీలకమని అంటున్నారు. నిజానికి, 2018 అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితితో పోల్చుకుంటే, అధికార బీఆర్ఎస్ అంత పటిష్టంగా లేదు. ఒక్క ఆర్థిక పరిస్థితి మినహా ఎన్నికల విజయానికి అవసరమైన మరే ఇతర ఫాక్టర్ లోనూ బీఆర్ఎస్ ముందున్నంత పటిష్టంగా లేదు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్)కు కలిసొచ్చిన సెంటిమెంట్, ఇప్పుడు ఇసుమంతైనా లేదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, బీఆర్ఎస్ గా పేరు మార్చుకుని, జాతీయ రాజకీయాల్లో ప్రవేశం కోసం బీఆర్ఎస్ నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలంగాణ సెంటిమెంట్ బీఆరేస్ వ్యతిరేక సెంటిమెంట్ గా మారుతోందని అంటున్నారు. అలాగే ప్రభుత్వ వ్యతిరేకత విషయాన్నే తీసుకుంటే 2018లో ఫిఫ్టీ 50 పర్సెంట్ కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఇప్పుడు, ఫిఫ్టీ పెర్సెంట్ గీత దాటేసిందని అంటున్నారు. మరోవంక పార్టీలో పైకి కనిపించే విభేదాలు కొన్నయితే, కనిపించని విభేదాలు అనేకం ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు, ఇతరత్రా అనేక రూపాల్లో వ్యక్తమవుతున్న విభేదాలు ఎన్నికల సమయానికి ఒక్కొక్కటికీ బయటకు వచ్చి భగ్గుమన్నా ఆశ్చర్య పోనవసరం లేదని అంటున్నారు. నిజానికి, పార్టీ అంతర్గత విభేదాలు ఎన్నికల సమయానికి పార్టీ నాయకత్వానికి సవాలుగా మారే సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయని పార్టీ అంతర్గత వ్యవహారాల పై అవగాహన ఉన్న పార్టీ పెద్దలు చెపుతున్న మాటగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణం, టీఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణ ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో అనే భయం బీఆర్ఎస్ నాయకులూ వ్యక్త పరుస్తున్నారు. మరో వంక సస్పెన్షన్ కు తిరుగుబాటు వంటి అనేక పరిణామాలు బీఆర్ఎస్ నాయకత్వాన్ని కలవరపాటుకు గురి చేస్తున్నాయని అంటున్నారు. నిజానికి ఇప్పుడు రాష్ట్రంలో మాజీ ఎంపీ పొంగులేటి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఎటు వెళతారు, ఏ పార్టీలో చేరతారు అనే విషయం చుట్టూనే తిరుగుతున్నా, ఆ ఇద్దరే కాకుండా అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు సహా కొందరు కీలక నేతలు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.అంతే కాకుండా నిన్న మొన్న కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఏఐసీసీ కార్యక్రమాల కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మొదలు అనేక మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ను ఎదుర్కోవడం ఒక్క బీజేపీకి మాత్రమే సాధ్యమని బావిస్తున్న నేపథ్యంలో మరి కొందరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.అదే జరిగితే, బీఆర్ఎస్' హ్యాట్రిక్' అనుమానమే అంటున్నారు.

# హైకోర్టులో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

**హైదరాబాద్**





తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. మధ్యాహ్నం 2:30 గంటలకు అవినాష్ రెడ్డి పిటిషన్ విచారణకు అనుమతించే అవకాశం ఉంది. హైకోర్టులో ఉన్న అన్ని కేసుల వివరాలు తమ ముందు ఉంచాలని ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్ విచారణ పెండింగ్‌లోనే ఉండగా భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసి అవినాష్ రెడ్డిని సీబీఐ విచారణకు పిలిచిందని లాయర్ కోర్టుకు వివరించారు.అయితే, అవినాష్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో కీలక అంశాలు ఉన్నాయి. సీఆర్పీసీ 160 కింద నోటీసులు ఇచ్చారని, తన స్టేట్మెంట్ రికార్డు చేశారని అన్నారు .వివేకా కూతురు సునీత స్థానిక ఎమ్మెల్సీ ద్వారా చంద్రబాబు, సీబీఐ ఆఫీసర్ కుమ్మక్కు అయ్యారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో తనను కుట్రతో ఇరికిస్తున్నారని వివరించారు. గూగుల్ టేకౌట్ ఆధారంగానే తనను నిందితుడిగా చేర్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు.వివేకానందరెడ్డి హత్య కేసులో నేడు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కానున్నారు. విచారణకు రావాలని నిన్న సీబీఐ అధికారులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం ఇది ఐదోసారి. ఇప్పటికే ఎంపీ అవినాష్ ను జనవరి 28, ఫిబ్రవరి 24, మార్చి 10, మార్చి 14 తేదీల్లో సీబీఐ విచారణ చేశారు. అవినాష్ రెడ్డి విచారణ సమయంలో గతంలో తరహాలోనే వీడియోలు, ఆడియోలు రికార్డ్ చేయనున్నారు.ముందస్తు బెయిల్ కోసం వేసిన పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయం తర్వాత విచారణకు వెళ్తానని ఓ టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. అప్పటివరకు సీబీఐ విచారణకు హాజరు కాలేనని అన్నారు. కోర్టుపై తమకు నమ్మకం ఉందని, సంబంధం లేని కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. న్యాయం గెలుస్తుందని తాము నమ్ముతున్నట్లు చెప్పారు. సీబీఐ అధికారుల ఎదుట హాజరు కావడం కోసం పులివెందులలోని తన నివాసం నుంచి నేడు తెల్లవారుజామునే అవినాష్ రెడ్డి హైదరాబాద్‌కు బయలు దేరారు. ఉదయం 5.30 గంటలకు అవినాష్ రెడ్డి పులివెందులలోని తన ఇంటి నుంచి బయలుదేరారు. ఏకంగా 10 వాహనాల్లో తన అనుచరులతో కలిసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హైదరాబాద్ కు ప్రయాణం అయ్యారు. వీరిలో వైఎస్ఆర్ సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా ఉన్నారు. నిన్ననే (ఏప్రిల్ 16) తండ్రి భాస్కర్ రెడ్డిని వివేకా హత్య కేసులో సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. నేడు కుమారుడు అవినాష్ రెడ్డిని విచారణకు పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. వివేకా హత్య కేసు దర్యాప్తును ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సీబీఐ దూకుడు ప్రదర్శిస్తోంది.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుల జాబితాలో తాజాగా ఎంపీ అవినాష్ రెడ్డి పేరు కూడా సీబీఐ చేర్చింది. ఇప్పటివరకూ జరిగిన సీబీఐ విచారణల్లో అనుమానితుడిగానే సీబీఐ పరిగణించింది. కానీ, తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్టు తర్వాత ఆయన్ను సీబీఐ జడ్జి ముందు ప్రవేశపెట్టినప్పుడు భాస్కర్ రెడ్డి కస్టడీ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌లో అవినాష్ రెడ్డిని సహ నిందితుడిగా పేర్కొన్నారు.

# కరిమాబాద్ లో మన బస్తి మనబడి

**వరంగల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన బస్తి-మన బడి కార్యక్రమంలో భాగంగా నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్ కరిమాబాద్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు సుమారు 97లక్షల రూపాయలతో మౌలిక వసతుల కల్పనకై పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,కార్పొరేటర్ మరుపల్ల రవి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారుఒక పక్క ప్రభుత్వ గురుకుల పాఠశాలలు మరోపక్కన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేస్తూ తెలంగాణలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు,సన్నబియ్యంతో భోజనం,స్కూల్ యూనిఫార్మ్ అందిస్తున్నామన్నారుతెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుందని అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థులకు గొప్ప విద్యను అందించి విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు సర్కారు బడులు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి,మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్,వగిలిశెట్టి అనిల్,వనం కుమార్, మరుపల్ల గౌతమ్, సంజయ్, సురేష్,కృష్ణ ,విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలంగాణలో టెన్త్, ఇంటర్ ఎగ్జామ్ రిజల్ట్స్‌పై క్లారిటీ

**హైదరాబాద్**

తెలంగాణలో టెన్త్, ఇంటర్ పరీక్షా పేపర్ వాల్యూయేషన్ ప్రక్రియ షురూ అయింది. ఫలితాల విడుదలపై కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ దిశగా అధికారులు కార్యాచరణను సిద్ధం చేశారు. పూర్తి వివరాలు ఏంటో తెలుసుకుందాం పదండి.పరీక్షలు అయితే రాసేశాం.. మరి ఫలితాలు ఎప్పుడూ.. ? ఇప్పుడు విద్యార్థుల్లో ఇదే హాట్ టాపిక్ అయ్యింది. ప్రజంట్ తెలంగాణలో టెన్త్, ఇంటర్ ఫలితాల వాల్యువేషన్ కొనసాగుతోంది. ఎంసెట్‌తో పాటు ఇతర పరీక్షలు ఉన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా ఇంటర్ వాల్యూయేషన్ ప్రక్రియ పూర్తి చేసి?. మే 10వ తేదీన ఫలితాలను విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. ఫస్ట్ ఇయర్, సెకండియర్ కలిపి దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈసారి ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. ప్రజంట్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్.. ఇంటర్ పుస్తకాలు పక్కనబెట్టి ఇక ఎంసెట్, నీట్, జేఈఈ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. 2023 -24 అకడమిక్ క్యాలెండర్ ప్రకారం వేసవి సెలవుల తర్వాత జూన్ 1 నుంచి ఇంటర్ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుందని బోర్డు వెల్లడించింది.ఇక ఏప్రిల్ 11న పరీక్షలు ముగియగా.. ఏప్రిల్ 14 నుంచి పదో తరగతి పేపర్ వాల్యూయేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 18 సెంటర్లలో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఏప్రిల్ 21వ తేదీ వరకు వాల్యుయేషన్ కంప్లీట్ చేసి? అనంతరం టేబులేషన్ ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఇందుకోసం మరో 10 రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే..మే 15 టెన్త్ ఎగ్జామ్ రిజల్ట్ విడుదల చేసే అవకాశం ఉంది. కాగా ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 4,86,194 మంది పరీక్షల కోసం దరఖాస్తు చేసుకోగా? వీరిలో 4,84,384 మంది అటెండ్ అయ్యారు.టెన్త్ పరీక్షలకు సంబంధించి కాపీయింగ్ కు పాల్పడిన 16 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కింద అధికారులు చర్యలు తీసుకున్నారు. విధుల్లో అలసత్వం వహించిన 18 మంది టీచర్లపై చర్యలు తీసుకున్నారు. పేపర్ లీక్ వంటి అంశాలు కుదిపేసిన నేపథ్యంలో.. విద్యాశాఖ పరీక్షా కేంద్రాల వద్ద టైట్ సెక్యూరిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్లి అపస్మారక స్థితిలోకి వెళ్లిన తల్లి.

**నిర్మల్**

చికిత్స కోసం కుమార్తెను ఆస్పత్రికి తీసుకెళ్లన ఓ మహిళ తానే ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. ఆస్పత్రి ఆవరణలో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఆస్పత్రి సూపరింటిండెట్ మహిళకు గుండెపోటు వచ్చిందని గ్రహించి వెంటనే సీపీఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన నిర్మల్ జిల్లా భైంసాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే భైంసా పట్టణం ముధోల్‌కు చెందిన శోభ అనే 45 ఏళ్ల మహిళ తన కుమార్తెను చికిత్స కోసం భైంసా ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లింది.ఓపీలో తమ వంతు కోసం ఎదురు చూస్తున్న శోభ ఉన్నట్టుండి ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఒక్కసారిగా కుప్పకూలిపోయిన మహిళను చూసి అక్కడున్న మిగతా వారు భయంతో కేకలు వేశారు. ఏం జరిగిందా అని అక్కడికి వచ్చిన ఆస్పత్రి సూపరింటిండెంట్ కాశీనాథ్ మహిళను పరిశీలించి గుండెపోటు వచ్చినట్టు గుర్తించారు. వెంటనే ఆమెకు సీపీఆర్ చేశారు. దాంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. క్షణాల్లో స్పందించి సీపీఆర్ నిర్వహించి మహిళ ప్రాణాలు కాపాడిన ఆస్పత్రి సూపరింటిండెంట్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం శోభ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# మేం కాదు.. పవన్ కల్యాణే

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**అమరావతి**

మంత్రి హరీశ్ రావు వర్సెస్ ఏపీ మంత్రుల మధ్య మాటల తూటాలు పేలిన విషయం తెలిసిందే. దీనిపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించడం.. ఏపీ రాజకీయాలను మరింత వేడెక్కింది. ఏపీపై మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత వైసీపీ మంత్రులు చేసిన విమర్శలు, ప్రతి విమర్శలు హద్దులు దాటి పోయారంటూ పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాలకులు వేరు.. ప్రజలు వేరు. నాయకులు చేసిన వ్యాఖ్యలకు ప్రజలకు సంబంధం లేదు. ఇది తెలంగాణ నాయకులు, ఏపీ మంత్రులకు కూడా వర్తిస్తుందంటూ పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు ఏ సందర్భంలో ఏపీపై మాట్లాడోగారో కానీ.. ఆ తర్వాత వైసీపీ మంత్రలు నోటికొచ్చినట్లు మాట్లాడారన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని విమర్శించటం సరి కాదని.. ఆత్మగౌరవం దెబ్బ తినేలా వైసీపీ మంత్రులు అదుపు తప్పి మాట్లాడడం తనకు మనస్థాపం కలిగించిందంటూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.అయితే, పవన్ వ్యాఖ్యలు ఏపీతోపాటు తెలంగాణలో సైతం చర్చనీయాంశంగా మారాయి. పవన్ వ్యాఖ్యలపై వైసీపీ నేత, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు స్పందించారు. తెలంగాణను, తెలంగాణ ప్రజలను తక్కువ చేసేలా తమ మంత్రులు ఒక్క మాట కూడా మాట్లాడలేదని అడపా శేషు అన్నారు. ఏపీ మంత్రులనుద్దేశించి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. పవన్ కల్యాణే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఏపీలో అభివృద్ధి గురించి తెలంగాణ మంత్రి హరీశ్ రావు మాట్లాడితే దానికి సమాధానంగా తెలంగాణలో పరిస్థితి గురించి ఏపీ మంత్రులు మాట్లాడారని అన్నారు. ఏపీ మంత్రులనుద్దేశించిన చెప్పిన మాటలను వెనక్కి తీసుకొని ఏపీ ప్రజలకు పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని శేషు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ అంటే జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్కు ఒక వ్యాపార సంస్థగా విమర్శించారు. వారానికో, పదిరోజులకోసారి రాష్ట్రానికి వచ్చి ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టి పోవడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. ఇక్కడి ప్రజలు ప్రజలుగా కనిపించడం లేదా అని పవన్ను ప్రశ్నించారు.

ప్రజా తపన
prajathapana.com

# విక్రమ్ బర్త్ డే స్పెషల్ గా "తంగలాన్" నుండి మేకింగ్ వీడియో రిలీజ్

మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ చియాన్ విక్రమ్ కొత్త సినిమా 'తంగలాన్'. పా. రంజిత్ డైరెక్షన్ లో రూపొందుతోన్న ఈ మూవీ నుంచి లేటెస్ట్ గా విక్రమ్ బర్త్ డే స్పెషల్ గా ఓ మేకింగ్ వీడియో గ్లింప్స్ ను విడుదల చేసింది మూవీ టీమ్. ఈ మూవీ గ్లింప్స్ కోసం అభిమానులు ఎప్పటి నుంచో ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. వారందరికీ నచ్చేలా మేకింగ్ తో పాటు ఓ అద్భుతమైన వీడియో రిలీజ్ చేశారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్(కేజీఎఫ్) నేపథ్యంలో కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా.. కంప్లీట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రంజిత్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ కోసం విక్రమ్ ఇంతకు ముందెప్పుడూ కనిపించని గెటప్ లో కనిపిస్తున్నాడు. ఈ వీడియో గ్లింప్స్ చూస్తోంటే మూవీ కోసం మొత్తం ఎంతో కష్టపడుతున్నట్టుగా ఉంది. ఈ తరహా చిత్రాల్లో విక్రమ్ ఎప్పుడూ ది బెస్ట్ ఇస్తాడు. అది మరోసారి తంగలాన్ తో కనిపించబోతోందనిపిస్తోంది.

ప్యాన్ ఇండియన్ సినిమాగా బహుభాషల్లో విడుదల కాబోతోన్న తంగలాన్ లో విక్రమ్ తో పాటు ఫీమేల్ లీడ్స్ లో పార్వతి, మాళవిక మోహనన్ నటిస్తుండగా.. ఓ కీలక పాత్ర కోసం హాలీవుడ్ నటుడు డేనియల్ కాల్లాగిరోన్ ను తీసుకున్నారు. ఇతర పాత్రల్లో పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై, ప్రీతికరణ్, ముత్తుకుమార్ తో పాటు అనేకమంది ఇతర ప్రముఖులు నటిస్తున్నారు.

అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతోన్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : ఎ.కిషోర్ సంగీతం : జి.వి.ప్రకాష్ కుమార్ రచయిత : తమిళ్ ప్రభ















Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950